## సంక్రాంతి కల్లా అన్ని ఆవాసాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలి



16లో...


# కరీంనగర్ వార్త



శనివారం 7, జనవరి 2023 | 16 పేజీలు


## ఎక్కడి దొంగలు అక్కడే




# ష్..గప్ చుప్

- 16 కోట్ల స్క్రాప్ మాయం సొమ్ము స్వాహా
- అమ్ముకున్న విద్యుత్ స్క్రాప్ సొమ్ము ఎవరు రికవరీ చేస్తారు..?
- విద్యుత్, మున్సిపల్ అధికారుల వాటా ఎంత..?
- తెరవెనుక ఉన్న సూత్రదారులు, పాత్రదారులు ఎవరు..?
- స్క్రాప్‌తో కాంట్రాక్టర్లకు ఏం సంబంధం..?
- కాంట్రాక్టర్ల గోదాముల చుట్టూ తిరుగుతున్న విద్యుత్ అధికారులు
- నాలుగేండ్లుగా స్క్రాప్ సొమ్ము ప్రభుత్వ ఖజానాలో జమ కాలేదు

2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఖజానాకు కరెంటోళ్లు ఖతర్నాక్ షాక్‌లు ఇస్తున్నారు. ఆ శాఖ పేరులోనే షాక్ ఉంది. అందుకు తగ్గట్టుగానే ఎన్‌పిడిసియల్ విద్యుత్ శాఖ అధికారులు షాక్ కొట్టే పనులు చేస్తుండటం కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది. నాలుగేండ్లుగా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న విద్యుత్ స్క్రాప్ అమ్మకం దందాపై " వార్త దినపత్రిక " అందిస్తున్న వరుస కథనాల్లో ఆసక్తికర ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నాలుగు సంవత్సరాలుగా స్క్రాప్ ఎక్కడ ఉంది... ఎవరి దగ్గర ఉంది... అమ్ముకున్నారా... అనే అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. స్క్రాప్ అమ్ముకుంటే వాటికి సంబంధించిన డబ్బులు కట్టి చేతులు దులుపుకుంటారా అనే విషయం సైతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఒక సామాన్యుడికి కరెంట్ కనెక్షన్, మీటర్ ఇవ్వాలంటే కాళ్ళు అరిగేదాకా ఆఫీస్‌ల చుట్టూ విద్యుత్ అధికారులు తిప్పుకుంటారు. మరి నాలుగు సంవత్సరాలుగా వర్క్ అర్డర్లు తీసుకోకుండా విద్యుత్ సిబ్బందిని ఎవరు ఆపారన్న ప్రశ్నలకు సమాధానం లేకుండా పోయింది.




## కేశోరాం కర్మాగారంలో కార్మికుడు మృతి

### - నష్టపరిహారం కొరకు మృతదేహంతో బైఠాయింపు



2వ పేజీలో...

**పాలకుర్తి, ప్రభాతవార్త:** బసంతనగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. మండలంలోని ఈసాలతక్కల్లపల్లికి చెందిన రడం పరుశరాములు గౌడ్ గత కొన్ని సంవత్సరాల నుంచి స్థానిక కేశోరాం సిమెంట్ కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికునిగా పని చేస్తున్నాడు. ఇటీవలనే ఆయన క్రేన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ అయ్యాడు. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం తన విధులకు హాజరై క్రేన్ వద్ద పనులు నిర్వర్తిస్తుండగా, ప్రమాదవశాత్తు పై నుంచి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## నెంబర్ 1 కాదు... అంతా 2నే

- రామగుండం కార్పొరేషన్‌లో అంతుచిక్కని రాజకీయం
- కాంట్రాక్టర్లను రింగ్ చేయడం పనులు అప్పగించడం
- ఏ పని జరగాలన్న నెంబర్ 2ను ఆశ్రయించాల్సిందే
- ఎమ్మెల్యే కనుసన్నల్లోనే దిశా నిర్ధేశం చేస్తోన్న డిప్యూటీ ?
- ఎమ్మెల్యే టిక్కెట్ లక్ష్యంగానే పావులు కదుపుతున్నాడని ఆరోపణ

16 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్‌లో ప్రథమ పౌరుడిగా... నగర పాలక సంస్థకు మేయర్‌గా వ్యవహరిస్తోన్న నెంబర్ 1ను కాదని ఇక్కడ అంతా నెంబర్ 2నే నిర్వహిస్తోన్న వైనం విస్మయం కలిగిస్తోంది. రామగుండం కార్పొరేషన్‌లో ఏ పని జరగాలన్న డిప్యూటీ మేయర్‌ను ఆశ్రయించాలనే నిర్ణయానికి వచ్చారనే విధంగా కనిపిస్తోంది.



# ష్.. గప్ చుప్

**మొదటి పేజీ తరువాయి...**

ఒక సామాన్యుడికి కరెంట్ కనెక్షన్, మీటర్ ఇవ్వాలంటే కాళ్ళు అరిగేదాకా ఆఫీస్‌ల చుట్టూ విద్యుత్ అధికారులు తిప్పుకుంటారు. మరి నాలుగు సంవత్సరాలుగా వర్క్ అర్డర్లు తీసుకోకుండా విద్యుత్ సిబ్బందిని ఎవరు ఆపారు. దీని వెనుక ఉన్న సూత్రదారులేవరు, పాత్రదారులు ఎవరు అనేది ఇప్పటికి బయటకు రాకుండా అటూ మున్సిపల్, ఇటూ ఎన్‌పిడిసియల్ ఉన్నతాధికారులు పావులు కదుపుతున్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటి పనుల్లో భాగంగా పాత విద్యుత్ ఐరన్ పోల్స్, కండక్టర్, ఇతర విద్యుత్ సామాగ్రిని మున్సిపల్ వాళ్ళు తొలగించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ స్క్రాప్‌ను విద్యుత్ అధికారులు ముందు క్రియేట్ చేసిన ఎస్టీమేట్స్‌తో సరి చూసుకొని, వర్క్ ఆర్డర్స్ క్రియేట్ చేసి మున్సిపల్ నుంచి స్రాప్ స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది కానీ, గడిడిచిన నాలుగేళ్ళలో స్క్రాప్ స్వాధీనం చేసుకొని జిల్లా విద్యుత్ స్టోర్‌కి తరలించింది నామమాత్రమే. ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు తొలగించింది దాదాపు 16 కోట్ల స్క్రాప్ అని మొదట విద్యుత్ అధికారులు తయారు చేసిన ఎస్టిమేషన్ లెక్కలే చెబుతున్నాయి. కానీ, ఈ స్క్రాప్‌ను మున్సిపల్ అధికారులు, విద్యుత్ స్టోర్‌కి అప్పజెప్పలేదు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోకపోవడమే అనే విషయం బహిర్గతం అవతుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం వస్తుంది అన్న చందంగా ఇప్పుడు స్క్రాప్ ఎక్కడ ఉంది అని వెతికే పనిలో విద్యుత్ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ విషయంను ఎన్‌పిడిసియల్ బాస్ సిరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏకంగా ఈ విషయంపై ఎంక్వైరీ అఫీసర్‌గా చీఫ్ జనరల్ మేనేజర్ ర్యాంక్ స్థాయి అధికారినే రంగంలోకి దింపి వివరాలు సేకరిస్తున్నారు అంటే అర్థం చేసుకోవచ్చు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల టీం ప్రత్యేకంగా రంగంలోకి దిగి స్క్రాప్ ఎక్కడ ఉంది అని వెతికే పనిలో పడ్డట్లు సమాచారం.

**- కాంట్రాక్టర్ల గోదాంలోకి స్క్రాప్ ఎందుకు వెళ్ళింది... ?**

విద్యుత్ శాఖ, మున్సిపల్‌తో స్క్రాప్‌ను తొలగించి ఇవ్వాలనేది ఆ రెండు శాఖల అగ్రిమెంట్... మరి మధ్యలో ఇక్కడ కాంట్రాక్టర్ లొల్లి ఏంది అంటారా... మరి అక్కడే ఉంది అసలు ట్వీస్ట్... మున్సిపల్ అధికారులు ఈ విద్యుత్ స్క్రాప్‌ను తొలగించి ఇవ్వాలని కాంట్రాక్టర్లకు అప్పజెప్పారు... కానీ వాళ్ళు అటూ మున్సిపల్‌కి గానీ, ఇటూ విద్యుత్ స్టోర్‌కి గానీ పంపలేదు. అంతా కరీంనగర్ మున్సిపల్, జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అనుకున్నట్లు జరిగితే ఏం బాధ ఉండేది కాదు.. ఈ విషయాన్ని వార్త దినపత్రిక బయట పెట్టడంతో అసలు సమస్య మొదలైంది. దీంతో అసలు ఎటువంటి సంబంధం లేని కాంట్రాక్టర్ల గోదాముల్లో స్క్రాప్ ఉందా అని వెతుకుతూ సీజ్ చేయడం, గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్ స్టోర్‌కు తరలించడం చేస్తున్నట్లు సమాచారం. నిబంధనల మేరకు మున్సిపల్ అధికారులు తొలగించిన స్క్రాప్‌ని జిల్లా విద్యుత్ స్టోర్‌కు మున్సిపల్ అధికారులు అప్పజెప్పాల్సి ఉంటుంది. కానీ, స్క్రాప్ మున్సిపల్‌లో లేదు, విద్యుత్ స్టోర్‌లోనూ లేదు... మరి ఎక్కడా ఉంది ఉంటారా మున్సిపల్ వాళ్ళు ఈ వర్క్‌ను కాంట్రాక్టర్లకు అప్పజెప్పారట.. అందుకే వారి గోదాముల్లో తొలగించిన స్క్రాప్ ఏమైనా ఉందేమో అని గోదాముల చుట్టు విద్యుత్ ఉన్నతాధికారుల ప్రత్యేక బృందం చక్కర్లు కొడుతుంది. ఎన్‌పిడిసిఎల్ సిజియం పర్యటన గోప్యంగా ఉంచి, స్క్రాప్ ఎక్కడా ఉందో తెలుసుకునే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. అసలు స్క్రాప్‌తో సంబంధం లేని కాంట్రాక్టర్ల గోదాంలోకి ఎలా, ఎందుకు వెళ్ళింది. తమ వద్దనే ఉందని ఎన్‌పిడిసిఎల్ అధికారులు సాకులు చెబుతూ చేతులు దులుపుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.






**- నాలుగేళ్ళలో స్క్రాప్ స్వాధీనం ఎందుకు చేసుకోలేదు...?**

గడిచిన నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ అధికారులు స్క్రాప్‌ను ఎందుకు విద్యుత్ స్టోర్‌కు అప్పజెప్పలేదు. ప్రతి నెలలో మున్సిపల్, విద్యుత్ శాఖలకు సంయుక్తంగా సమావేశం జరుగుతుందని జిల్లా విద్యుత్ ఉన్నతాధికారి చెప్పిన విషయం. మరి ఈ నాలుగు సంవత్సరాల్లో మున్సిపల్ తొలగించిన స్క్రాప్ ఎందుకు జిల్లా విద్యుత్ స్టోర్‌కు చేర్చలేదో ఆ అధికారికే తెలియాలి మరి. ఇది కేవలం తన తప్పు లేదని, కింది స్థాయి సిబ్బందిదే తప్పు అన్నట్లుగా ముందు నుంచి పక్కా మాస్టర్ ప్లాన్ అమలు చేస్తూ, తన చేతులకు మట్టి అంటకుండా ఇప్పుడు కూడా కింది స్థాయి సిబ్బందినే బలి చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఇదంతా ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే జరిగినప్పటికి ఎవరు నోరు విప్పకూడదని అదేశాలు సైతం జారీ చేసినట్లు సమాచారం. నిబంధల మేరకు మున్సిపల్ అధికారులు తొలగించిన స్క్రాప్‌ను జిల్లా విద్యుత్ స్టోర్‌కు తరలించి టెండర్లు పిలిచి అమ్మకాలు జరుపాల్సి ఉంటుంది. ఆ నిబంధనలేమి అధికారులు పాటించకపోవడం కొసమెరుపు. నాలుగు సంవత్సరాలుగా తొలగించిన స్క్రాప్ మొత్తం దొరుకుతుందా అనేది ఒక ప్రశ్న అయితే ఒకవేళ దొరకకపోతే ఈ స్కామ్‌లో ప్రమేయం ఉన్న సూత్రదారి, పాత్రదారులను పక్కకు తప్పించి, కింది స్థాయి సిబ్బందిని బలిచేసి చేతులు దులుపుకునేందుకు సైతం పథకాలు రచిస్తున్నట్లు ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ విషయంపై పూర్తిగా విచారణ జరిపేందుకు ఎంక్వైరి టీమ్ ఇప్పటికే రంగంలోకి దిగింది. దాదాపు 16 కోట్ల విద్యుత్ స్క్రాప్ సొమ్ము ప్రభుత్వ ఖజానాలో జమ చేయనందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి...

# కేశోరాం కర్మాగారంలో కార్మికుడు మృతి

**మొదటి పేజీ తరువాయి...**

హుటాహుటిన పరుశరాములు గౌడ్‌ను మెరుగైన చికిత్స కోసం పెద్దపల్లికి తరలిస్తుండగా, మార్గం మధ్యలోనే మృతి చెందాడు. కార్మికులు పరుశరాములు గౌడ్ మృతదేహాన్ని కంపెనీ మెయిన్ గేట్ వద్దకు తీసుకు వచ్చి బైఠాయించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కంపెనీకి చేరుకున్నారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, బిజెపి నాయకుడు కౌశిక హరి, ఈసాలతక్కళ్లపల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తోపాటు ఇతర నాయకులు పర్శవేని శ్రీనివాస్, దాడి మహేష్ తదితరులంతా కంపెనీకి గేట్ వద్దకు చేరుకొని యాజమాన్యంతో నష్టపరిహారం కోసం చర్చలు ప్రారంభించారు. కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని వారు యాజమాన్యాని్న డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి 30లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని వారు యాజమాన్యం దృష్టికి తీసుకుపోయారు. శుక్రవారం రాత్రి వరకు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. చర్చల్లో గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి రాజమౌళి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఇంజపురి నవీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తంగెడ అనిల్ రావు, తలారీ శంకర్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి తదితరులున్నారు.





## గ్రామ రెవిన్యూ సదస్సుల ద్వారా
# శాశ్వత పరిష్కారం

**భూపాలపల్లిరూరల్, ప్రభాతవార్త**

రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలో భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్య అతిధిగా ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంబాపూర్ గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఎంఎల్ఎ, గ్రామస్తులు తన దృష్టికి పలుమార్లు తీసుకువచ్చారని, సర్వే నెంబర్ 246లోని 500 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉన్న రైతులకు నిభందనల ప్రకారం పట్టాల పంపిణీ చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి ద్వారా ప్రజల వద్దకు వచ్చి రైతుల భూ సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు. గత నెలలో ఎంఎల్ఎ గారితో కలసి రేగొండ మండలం రామన్నగూడెం గ్రామంలో 662, 663 సర్వే నెంబర్‌లోని 400 మంది రైతులకు సంబందించిన భూ సర్వే పూర్తి చేశామని, త్వరలో పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. అదే విధంగా కాటారంలో 501 సర్వే నెంబర్‌లో 800 ఎకరాలు 600 మంది రైతులకు అందించేందుకు సర్వే చేపట్టామని, చిట్యాల మండలం నైన్‌పాక, చైన్‌పాక, నవాబ్ పేట, రేగొండ మండలం కొత్తపల్లి, భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామ సమస్యల పరిష్కారంకు చర్యలు చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు. భూసమస్యల పరిష్కారంకు పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎవరికి రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ సేవ కేంద్రాల్లో సైతం ధరఖాస్తు అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని 221 రెవిన్యూ గ్రామాల్లో వచ్చే నాలుగు మాసాల్లో భూ సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ధరణి భూ సమస్యల పరిష్కారంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్రంలో 3వ స్ధానంలో ఉందని, ఇక్కడి కలెక్టర్ , అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల కేంద్రంగా చిత్తశుద్దితో పనిచేస్తున్నారని అభినందించారు. అనంతరం మండలంలోని రూరల్ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ది కార్యక్రమాలను ప్రారంభించారు. పంబాపూర్ గ్రామంలోని సుద్దవాగుపై నిర్మించిన రూ. 4 కోట్ల బ్రిడ్జి, గ్రామంలో నిర్మించిన రూ. 20 లక్షల అంతర్గత రోడ్లను, దీక్షకుంట గ్రామంలో రూ. 42 లక్షలతో దీక్షకుంట, పంబాపూర్ బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్ధాపన చేశారు. అదే విధంగా పంబాపూర్ గ్రామంలో మండల బిఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతితో కలసి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, ఆర్‌డిఓ శ్రీనివాస్, తహసిల్ధార్ ఎండి ఇక్బాల్, టిఆర్ఎస్ రూరల్ అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, ఎంపిపి మందల లావణ్య, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## రైతు కల్లాలను ఆపేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సిగ్గుండాలి

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**

సముద్రం ఒడ్డున చేపలు ఆరబెట్టుకునేందుకు కాంట్రాక్టర్ల కబ్జాలకు అనుమతులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైతులు ధాన్యం ఆరబోసుకునేందుకు కట్టే కల్లాలను ఆపడానికి బిజెపి ప్రభుత్వానికి, కేంద్ర మంత్రికి సిగ్గు ఉండాలని రాష్ట్ర పంఆయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వర్ధన్నపేట నియోజకవర్గం జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో పట్టణ విభాగంలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు రావడం పట్ల మంత్రి ఎమ్మెల్యే అరూరి రమేషన అధికారులు సిబ్బందిని శాలువా కప్పి సన్మానించి అభినందించారు. అనంతరం పర్వతగిరి శివాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తెలంగాణకు అనేక అవార్డులు ఇస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డులు ఇవ్వడంతో పాటు డబ్బులు కూడా ఇస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ మార్గదర్శనంలో, మంత్రి కేటిఆర్ ప్రోత్సాహంతో పట్టణాలు అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయని పట్టణ విభాగంలో తెలంగాణ మున్సిపాలిటీలు దేశంలో ఉత్తమంగా నిలుస్తున్నాయని అన్నారు. అదేవిధంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పల్లెలు దేశంలోని ఆదర్శంగా ఉన్నాయన్నారు. దేశంలో నాల్గో స్టార్ రేటింగ్‌లో మొదటి మూడు అవార్డులు తెలంగాణ రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకే రావడం మా పనితీరుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనివల్ల అవార్డులు ఇవ్వక తప్పని పరిస్థితి కేంద్రానికి ఏర్పడిందన్నారు. ఈ నిజాలు తెలుసుకోలేక బిజెపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇక నుంచి అయినా కండ్లు తెరవాలని అన్నారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి కేంద్రం నిధులు తెలంగాణ రాష్ట్రం దారి మళ్లించింది. అనడానికి సిగ్గు ఉండాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసేందుకు కల్లాలు కడుతుంటే కేంద్రం అడ్డుకుంటుందని దానిని ఆపలేక, నిధులు ఆపడం కేంద్రమంత్రికి ఎంత వరకు సమంజసమో తెలుసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల సముద్రం ఒడ్డున చేపలు ఎండబెట్టుకోవడానికి కాంట్రాక్టర్ల కల్లాలను అనుమతి ఇస్తున్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతులు ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు నిర్మించుకుంటే అనుమతి వ్వకుండా డబ్బులు వాపస్ ఇవ్వాలని అనడం రైతుల వ్యతిరేక బిజెపి విధానాలకు నిదర్శనం అన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

**650 కోట్ల నిధులు కెటాయించాం**
**నూతన గ్రామాపంచాయితీలను ఏర్పాటు చేశాం**
**చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

ప్రభాతవార్త,గంగాధర...



చొప్పదండి నియోజక వర్గాంలోని ఆరు మండలాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన నివాసంలో నియోజకవర్గం ఆరు మండలాల ప్రజాప్రతినిధులతో శుక్రవారం సమావేశం అయి మిడియాతో మాట్లాడారు.ముఖ్యంత్రి చొరవతో 650 కోట్టు ఖర్చు పెట్టి ప్రజా అవసరాలను తీర్చామని అన్నారు. గ్రామాలలోని 54నూతన గ్రామ పంచాయితీలకు 10కోట్ల 80లక్షలు నూతన భవనాలు మంజూరు చేశామని అన్నారు. పల్లెదవాఖానాలు ఏర్పాటు చేసి అందులో ఎంబిబిస్ డాక్టర్లను సైతం నియమించినట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజేపి పార్టి తెలంగాణా లో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఏరాష్ట్రంలోనైనా ప్రవేశ పెట్టిందో చెప్పాలని అన్నారు. దేశం మొత్తం బిఆర్ఎస్ వైపు చూస్తుం దని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రదానమంత్రిగా చూడాలని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరు కుంటు న్నారని అన్నారు. చొప్పదండి మండల కేంద్రాన్ని 72కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.కొండగట్టు దేవస్థానికి వంద కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని అన్నారు. మద్దుట్ల, నారాయణపూర్ రిజర్వాయర్ సమ స్యలు తీరుస్తామని అన్నారు. బిజేపి ప్రభుత్వ సంస్తలను ప్రవేటు పరం చేసిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కెటాయించిన ముఖ్యమంత్రికి, కేటిఆర్‌కు,ఎర్రబెల్లి దయా కర్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి,కి, ప్రణాళికసంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆరుమండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు,అన్ని మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో సెయింట్ మదర్ థెరిస్సా విద్యార్థుల పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాల విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు విద్యార్థులకు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వాదాలను అందించారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో విద్యారంగంలో మరింత రాణించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు కుర్మచలం రత్నాకర్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ సేవాదళం 2023 క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచి కావేరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో క్యాలెండర్ ముద్రించి గడపగడపకు అందించడం హర్షనీయమని ధూళికట్ట వడ్కపూర్ సర్పంచులు కావేరి భూమేష్,మహంకాళి,తిరుపతి అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో కేసీఆర్ సేవాదళం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ద్వారా ఎందరినో ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందిస్తూ బాధితుల బాధలను పంచుకుంటున్న జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, జూలపల్లి బిఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ జెటి సతీష్,కేసీఆర్ సేవాదళం ఎలిగేడు మండల అధ్యక్షుడు బింగి రాజు,మాజీ జెడ్పిటిసి పర్శారాములుగౌడ్,మెరుగు రాజు,మోతే సంపత్,దేవ రాజయ్య, రంగు పర్శారా ములు, సాగర్, పుల్లూరి రాజేశ్వరరావు,స్వామి,కనకయ్య, గట్టయ్య, ప్రవీన్, నరేష్‌లు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిప్యూటీ డిఎంహెచ్‌వో వినతి**

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌వో వినత వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌వో తనిఖీ చేశారు. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌వోగా డాక్టర్ వినత బాధ్యతలు చేపట్టిన మొదటిసారి మానకొండూర్ ప్రథమ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి ఆరెల్లి కిరణ్‌కుమార్, సిహెచ్‌ఓ రాజునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడ్డ గీతాకార్మికుని బిసి సంక్షేమశాఖ ఆర్థిక సహాయం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన కొంగ్ర రాజయ్యగౌడ్ అనే నిరుపేద గీతాకార్మికుడు ఇటీవల తాటిచెట్టుపైనుండి పడి



తీవ్రంగా గాయపడగా శుక్రవారం అతనికి బిసి సంక్షేమ శాఖ నుండి ఆర్థిక సహాయాన్ని అందించారు. కొంగ్ర రాజయ్యగౌడ్ తాటిచెట్టుపై నుండి పడి కాలు విరగటంతో అతనికి తాత్కాలిక సహాయంగా బిసి సంక్షేమశాఖ నుండి రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం అధికారితో పాటు గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఎరువుల గోదాంను పరిశీలించిన ఏడిఏ

మంథని - ప్రభాతవార్త

మంథని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల గోదాంను శుక్రవారం వ్యవసాయ శాఖ మంథని ఏడిఏ మురళీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంఘంలోని ఎరువుల స్టాకు వివరాలను తనిఖీ చేశారు. అదేవిధంగా ఎరువుల పిఓఎస్ మిషన్‌లో ఎరువుల విక్రయాలకు సంబంధించిన వ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట సంఘం సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్, సంఘ సిబ్బంది నారమళ్ల చిన్నయ్య ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## దొంగ తిరుపతిపై పీడీ ఆక్ట్ కేసు నమోదు

**మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్**

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ గోదాంలో సిలిండర్‌లు ఎత్తుకెళ్లిన బత్తిని తిరుపతి(41)దొంగపై పీడీ ఆక్ట్ కేసు నమోదు చేసినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ మండలంలోని ఈదులగట్టెపల్లి మెన్ రోడ్డు ప్రక్కన గ్యాస్ గోదాంలో కరీంనగర్ నగునూర్‌కు చెందిన బత్తిని తిరుపతిని ఉద్యోగంలో నుండి యజమాని తొలగించాడని కోపంతో గోదాంలో 260గ్యాస్ సిలిండర్లు(మొద్దులు) ఎత్తుకెళ్లడమే కాకుండా గ్యాస్ ఓనర్‌ను హత్యా ప్రయత్నం చేయాలని ఉద్దేశంతో ఉత్తరప్రదేశ్ వెళ్లి అక్కడ నుండి 2నాటు తుపాకులు కొనుగోలు చేసి గ్యాస్ ఆఫీస్‌లోకి వెళ్లి చూడగా అక్కడ ఓనర్ లేక పోయెసరికి గ్యాస్ ఆఫీస్‌లో రూ.38వేలు రూపాయలు, తుపాకి చూపెట్టి డబ్బులు ఎత్తుకెల్లాడని బాధితుడు మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తుపాకీతో భయభ్రాంతులు సృష్టించిన బత్తిని తిరుపతిపై మానకొండూర్ పోలీస్‌లు పీడీ ఆక్ట్ నమోదు చేసి చర్లపల్లి జైలుకు తిరుపతిని పంపించినట్లు తెలిపారు. ఆసాంఘీక చట్ట వ్యతిరేక పనులు చేసే వారు జాగ్రత్తగా ఉండాలని సీఐ రాజ్‌కుమార్ సూచించారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అభిషేకాలు

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా



అభిషేకాలు నిర్వహించి మహిళలతో కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హజరై అమ్మవారి కృపకు పాత్రులైనారు. జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవీన్‌కుమార్‌లు వేద మంత్రోచ్చరణ మద్య ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 600 మందికి పైగా అన్నదానంలో పాల్గొన్నారు. సాయంత్రం పల్లకి సేవ, ఉంజాల్ సేవ, లలిత సహస్ర పారాయణం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నడ్డాతో వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో నేడు జరిగే బూత్‌కమిటీల వర్చువల్ సమావేశాన్ని మంథని నియోజకవర్గంలోని బిజెపి నాయకులు విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. శనివారం ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు జరుగు ఈ వర్చువల్ సమావేశంలో బూత్ కమిటీ సభ్యులకు సూచనలు, సలహాలు అందించనున్నారని ఆయన తెలిపారు. స్థానిక ఎస్‌ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అని ్న బూత్ కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

**LOSS OF PASSPORT**

Md.Aleemuddin S/o Kaleemuddin, R/o H.No.5-21,Tharakaramnagar, Jagtial,Jagtial District is Lost his Original Passport No.F8058975 on 04-01-2023 at Dharur (V) if traced please in form on

**MOBILE NO.8688883491.**

Date:06-01-2023, Md.Aleemuddin

# బీజేపీ అధికారంలోకి రావాలంటే బూత్ కమిటీలో ప్రధాన పాత్ర

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బూత్ కమిటీలే ప్రధాన పాత్రయని కోరుట్ల పాలక్ మాజీ ఎమె ్మల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. పట్టణంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శీలం వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పాలక్ మాజీ ఎమె ్మల్యే సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర ్గ స్థాయి బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల మహా సమ్మేళానికి నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనంలో శక్తి కేంద్రంలోని వచ్చే బూత్ కమిటీలు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా వీడియో కాన్ఫరెన్స ద్వారా రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకోసం శక్తి కేంద్రం, బూత్ అధ్యక్షులకు దిశనిర్వేం చేయబోతున్నారన్నారు. ఈ సమావేశంలో కోరుట ్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్‌గౌడ్, పార్లమెంట్ కోకన్వీనర్ సదాశివ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, ప్రధాన కార్యదర్శులు మొలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు మాసం ప్రసాద్, వేణు, తిరుమలవాసు, రమేష్, అశోక్, సాయిచంద్, వెంకటి, రాజేందర్ సంపత్, రాజేందర్, దుర్గాప్రసాద్, రాజేష్, చాంద్‌పాషా, మహేష్, ప్రవీణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపి.నడ్డా బూత్ అధ్యక్షులు పదాధికారులు బూత్ సభ్యు లను ఉద్యేశించి వర్చువల్ మీటింగ్ 7వ తేదిన నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమె ్మల్యే నందీశ్వర్‌గౌడ్, నియోజకవర్గ ప్రభారి మీసాల చంద్రయ్య, నాయకులు మల్లికార్జున్, సత్యనారాయణ, నాయకులు ధర్మారెడ్డి, సంజీవ్, మధుసూదన్, జగన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజు, శంకర్, రమేష్, సంతోష్, జీవన్, శేఖర్, మధు, రాజు, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్రాభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో కార్యనిర్వాహణ బ్రహ్మశ్రీ లక్ష్మ నరిసింహాశాస్త్రి ఆధ్వర్యంలో 27హోమ గుండాలతో 108దంపతులచే రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, విష్ణు సహస్రనామార్చన, లలిత సహస్ర నామార్చన, గోమాత పూజ, చేపట్టారు. కోరుట్ల కార్యనిర్వాహకులు శ్రీశ్రీశ్రీచంద్రమౌళిశ్వర స్వాములు, శ్రీగాయిత్రి విశ్వకర్మశారదాదేవీ పీఠాధిపతులు ముల్కాల్ శ్రీశ్రీశ్రీ శ్రీహరి మౌనస్వాములు, ప్రధాన ఆచార్యులు పబ్బోజి సంతోష్‌శాస్త్రి, నూనె మహేశ్వరశర్మ, ఎదులాపురం ప్రవీణ్‌శర్మ, గజ్జెల ప్రవీణ్‌శాస్త్రి, గిరీష్‌శర్మలు భక్తులకు ప్రవచనాలు అందజేశారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని రుద్రాభిషేకం నిర్వహించుకోగా, భక్తులకు ఆశీర్వచనాలు అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ నాయకులు కొత్త సురేష్, కొత్త సుధీర్, ఇందూరి సత్యం, తునికి భాస్కర్, బెజ్జారపు రాజు, అల్లాడి ప్రవీణ్, నీలి కాశీనాథ్, శ్రీపాద సీతారాములు, కడకుంట్ల సత్యనారాయణ, కొత్త సునీల్, నీలి మధు, బచ్చు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన జర్నలిస్ట్‌లకు ఇళ్లు మంజూరీ చేయాలి

### మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ డబుల్ బెడూరూం ఇళ్లను మంజూరీ చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే హెచ్-143(ఐజేయూ) నాయకులు జిల్లా కలెక్టర్ గుగులోతు రవికి వినతిపత్రం అందజేశారు. వృత్తినే నమ్ముకొని సమాజం కోసం పాటుపడుతున్న అర్హత కలిగిన జర్నలిస్ట్‌లందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూంలు మంజూరీ చేయాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 8,9,10వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే టీయూడబ్ల్యూజే హెచ్-143(ఐజేయూ)మహా సభ పోస్టర్‌లను జగిత్యాల ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ చేతుల మీదుగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారీ రామకృష్ణ, దొమ్మటి అంజుగౌడ్, కార్యదర్శులు ప్రవీన్, రాజేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సాజిద్, ఫిరోజ్‌ఖాన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "నమ్మాళ్వార్ పరమపదోత్సవం"

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అతిపురాతనమైన ఆలయంలో శ్రీవేంకటేశ్వరాలయంలో " నమ్మాళ్వార్ పరమపదోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నరసింహాచారి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, శ్రీనివాసచారి, నేరేళ్ల రామకృష్ణ, శ్రీనాథ్, ఈఓ విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, ఆండాళ్‌గోష్టి బృందం, భక్తులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ముగ్గుల పోటీలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని చల్లూరు జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఆర్టీఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని శుక్రవారం ముందస్తుగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... పాఠశాలలోని రంగు రంగుల ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగను తలపిస్తున్నాయని అన్నారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా పిల్లల బంధువులు ఇంటికి వెళ్ళిన



సందర్భంలో జాగ్రత్త వహించాలని అన్నారు. గతంలో పిల్లలు మైదానంలో క్రీడలు ఆడుకునే వారు అని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ వచ్చిన తర్వాత ఫోన్‌లోనే గేమ్స్ ఆడుతున్నారని, ఫోన్‌లో గేమ్స్ ఆడే సందర్భంలో లింక్స్ పైన క్లిక్ చేసినట్లయితే విలువైన సమాచారం హ్యాక్ అయి బ్యాంక్ ఖాతాలో డబ్బు మాయం అవుతుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కార్యదర్శి దండి శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, పెద్ది మల్లారెడ్డి, జక్కు నారాయణ, ఆర్టీఏ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాస్, అజయ్, విద్యా కమిటి చైర్మన్ శ్రీనివాస్, ఫసినోద్దిన్, అజయ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## శబరిమలైకు వెళ్లే అయ్యప్ప భక్తులకు రైలులో బిక్ష ఏర్పాటు చేసిన శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త**



మంథని నుండి శబరిమలైకు వెలుతున్న అయ్యప్ప భక్తులకు ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గురువారం రాత్రి రైలులో బిక్ష ఏర్పాటు చేశారు. రామగుండం నుండి రైలులో బయలుదేరిన అయ్యప్ప భక్తుల కోసం ఆంధ్రప్రదేశ్ తిరుపతి వద్ద వారికి ప్రత్యేకంగా బిక్షను ఏర్పాటు చేసి వారికి రైలులో అందించారు. శబరిమలైకు వెలుతున ్న అయ్యప్ప భక్తుల కోసం రైలులో బిక్ష ఏర్పాటు చేసేవిధంగా చూడాలని మంథనిలోని అయ్యప్ప భక్తులు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును కోరగా తిరుపతి వద్ద ప్రత్యేకంగా బిక్షనను తయారు చేసి వారికి అందించారు. ఈ సందర్భంగా అయ్యప్పభక్తులు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు కృతజ ్ఞతలు తెలిపారు.

## సాయిరాం గురుస్వామికి ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన కంటేశ్వర సేవా సమితి సాయిరాం గురుస్వామి 33వ



సారి అయ్యప్ప స్వామి దీక్షను ఆచరించి గత 32సంవత్సరాలుగా శబరిమలలోని అయ్యప్పస్వామి దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ యేడు కూడా తన భక్త బృందం సభ్యులతో కలిసి శబరిమల వెళ్లి తన స్వాములకు దగ్గరుండి అయ్యప్పస్వామిని దర్శనం చేయించి, వారిని క్షేమంగా స్వగ్రామానికి చేర్చారు. వృద్ధ వయస్సులో సైతం అయ ్యప్ప స్వామి అనుగ్రహంతో కొండలు దాటి అయ్యప్ప దర్శనం చేయించిన సాయిరాం గురుస్వామిని కంటేశ్వరసేవా సమితి సభ్యులు, అయ్యప్పస్వామి భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాములు గడేల రాజు, కోటేష్, వైస్.గౌడ్, మధులతో పాటూ పలువురు స్వాములు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని బొంతుపల్లి, ఎలాబాక గ్రామాలలో శుక్రవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వెంకటేశ్వర రావు, డాక్టర్ మహేష్, డాక్టర్ విజయ్ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి గణేష్, ఏఈవో రాకేష్, ఏవో శ్రీకాంత్‌లతో కలిసి వరి పంటలను పరిశీలించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వరి పంటలను ఆశించు చీడ పురుగులను పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూర్యాన్ 3జీ గుళికలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4 జీ గుళికలు 8 కిలోల లేదా క్లోరంట్రా నీలిప్రొల్ 4 కిలోల

జగిత్యాల వార్త

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ జిల్లా కలెక్టర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రవికి కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు వచ్చాయని, మళ్లీ రీ



సర్వే చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సర్వే చేయలేదని అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేశారని అన్నారు. ఈనెల 8 వరకు కూడా మీసేవా కేంద్రంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకో వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్స్ నాయ కులు పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న నిజామాబాద్ ఎమ్మెల్యే

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని నిజామాబాద్



నియోజకవర్గం ఎమ్మెల్యే గణేష్ గుప్తా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు నృసింహాలయంలోని అన్ని ఆలయాల్లో ఎమ్మెల్యే పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు సురేందర్, నరేష్, కొమురయ్య, రవీందర్, సురేందర్, రవి, అర్చకుడు తిరుపతి పాల్గొన్నారు.

## సంఘ భవనానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల హాబ్సీపూర్ గ్రామ గౌడ సంఘం, మున్నూరుకాపు సంఘం, మాదిగ, మాల కుల సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి సంఘ భవనాలకు అదనపు నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి, సర్పంచ్ రాజేశ్వరరెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలించిన వ్యక్తులపై కేసు నమోదు

సైదాపూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఎలాబోతారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఎలాబో తారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 8 పావురాల చెరువు నుండి కుంచం సాయికుమార్ అనే



వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్నాడని తహాశీల్దార్ మేరకు సంఘటన స్థలానికి వెళ్ళి జెసిబి, మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకొని అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఎవరైన మట్టిని తొలగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త :

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న బ్రాహ్మణ సంఘం భవనంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ బాధ్యులు ఇందారపు రామకృష్ణ, జక్కు రవీందర్, పైడి మారుతి, సిర్ప రాజయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌కు చెందిన న్యూరాలజిస్టు పానుగంటి వివేక్, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులైన హైదరాబాద్‌కు చెందిన పానుగంటి అచ్యుత్‌లచే ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, కిడ్నీ వ్యాధికి సంబంధించిన రోగులు, చెవి, ముక్కు, గొంతు, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి వైద్య శిబిరంలో ఉచితంగా టెస్టులు చేయడంతో పాటు మందులు సైతం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని సదరు లయన్స్ క్లబ్ బాధ్యులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి వైద్య సేవలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఎమ్మెల్యేకు రామాలయ కమిటీ తీర్ధ ప్రసాదాలు అందజేత

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ దరూర్ క్యాంప్ రామాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మాండ బేరి నరేష్ పాలకవర్గం శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యేలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలయజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓద్ది రామ్మోహన్‌రావు, శ్రీపాల్ రెడ్డి, ఆనంద్ రావు, శివ కేసరిబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీంలు

### - ఎస్ఐ జన్ను ఆరోగ్యం

సైదాపూర్, ప్రభాతవార్త :



మహిళల భద్రత కోసమే షీ టీంలు పని చేస్తాయని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. శుక్రవారం మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వివిధ రకాల యాప్స్‌లో ఫోటోలు, వీడియోలు అప్లోడింగ్ చేయడం వల్ల వచ్చే సమస్యల గురించి వివరించారు. సైబర్ నేరాలకు సైతం జరిగే అవకాశం ఉందని విద్యార్థులకు తెలిపారు. బాలికలపై ఎవరైన వేధింపులకు పాల్పడితే వెంటనే 100, 1098, 9440785182 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మహిళల భద్రత కొరకు షీ టీంలు ప్రతినిత్యం నిఘా ఉంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హాన, షీ టీమ్ కానిస్టేబుల్ స్వప్న, సైదాపూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెలవు దినాల్లో పది ప్రత్యేక తరగతులు వద్దు

### తపస్ నాయకుల విజ్ఞప్తి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో సాధారణ సెలవు దినాల్లో 10 పదవ తరగతి ప్రత్యేక తరగతుల, షెడ్యూల్డ్ ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులపై పున:ఆలోచించాలని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి బి.జగన్మోహన్‌రెడ్డికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ శుక్రవారం విజ్ఞప్తి చేసింది. నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి ప్రత్యేక తరగతుల షెడ్యూలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా కొనసాగుతుందని అదనంగా సెలవులలో ప్రత్యేక తరగతులు అవసరం లేదని విద్యార్థులపై అదనపు భారం పడి ఒత్తిడికి గురవుతారని అన్నారు. కావున అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతారని ఈ విషయాన్ని పరిశీలించి ప్రత్యేక తరగతులు జిల్లాలో రీ షెడ్యూల్ చేయాలని నాయకులు కోరారు. తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ ప్రాతినిధ్యం చేశారు.

## కౌన్సిలర్ బాలె లతను పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ బాలే లత అనారోగ్యంతో పట్టణంలోని (మోహన్ రెడ్డి శాంతి హాస్పిటల్)లో అడ్మిట్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్న మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్. వెంట కౌన్సిలర్స్ సిరికొండ పద్మ, వొద్ది శ్రీలత, దాసరి లావణ్య ఉన్నారు.

## గ్రామ అవసరాలకు అధికారులు ప్రభుత్వ భూమిని కేటాయించాలి

### - సర్పంచ్ సముద్రాల రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.

ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామ అవసరాలకు కేటాయించాలని ఖమ్మంపల్లి గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్ అధికారులను కోరారు. ఖమ్మంపల్లి గ్రామంలోని 617, 618 సర్వే నెంబర్లలో సుమారు 500 ఎకరాల భూమి ఉన్నట్లు అధికారులు లెక్కలు చూపిస్తున్నారని, గ్రామ అవసరాల కోసం భూమి కావాలని ఎన్ని సార్లు విన్నవించి పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ యువకులకు ఆట స్థలంతోపాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహాశీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగిందని తెలిపారు. అలాగే మరికొంత మంది రైతులకు పట్టాలు ఇచ్చినప్పటికీ హద్దులు చూపించలేదని, ఆ భూమిని సాగు చేసుకునేందుకు అనుకూలంగా లేదని అన్నారు. దీంతో రియల్ ఎస్టేట్ దందా నడుస్తుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమితోపాటు గ్రామ అవసరాలకు భూమిని కేటాయిస్తూ గ్రామంలోని మరికొంత మంది నిరుపేదలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు.

మెటుపల్లి వార్త

# ఎస్ఐ పై మానవ హక్కుల కమీషనర్‌కు, డిజిపికి ఫిర్యాదు

**- విచారణ చేపట్టి రుజువైన తర్వాతనే కేసు నమోదు చేసి బైండోవర్ చేసాం : ఎస్ఐ**

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రానికి చెందిన రైతు బోడకుంట శంకర్ ఓదెల గ్రామంలో తమకు వారసత్వంగా వచ్చిన భూమిని మాకు ధర ఎకరానికి 30 లక్షలు చెప్పి సదరు వేరే వ్యక్తికి తక్కువ ధరకు అమ్మారు. వారసత్వంగా వచ్చిన భూమిని మేమే కొంటాము అనే విషయంలో బోడకుంట తిరుపతికి మాకు తగాదా ఏర్పడడంతో పొత్కపల్లి ఎస్ఐ మహేందర్ సివిల్ వివాదంలో తలదూర్చి తనను అకారణంగా




వేధిస్తున్నారని పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని బెదిరించారని ఆరోపించారు. తిరుపతితో రాజీ కుదుర్చుకోవాలని ఒత్తిడి చేశారని అందుకు అంగీకరించకపోవడంతో తనపై అన్యాయంగా కేసు బనాయించి మండల మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేశారని తెలిపారు. ప్రత్యర్థి బోడకుంట తిరుపతితో కుమ్మక్కై అధికార దుర్వినియోగానికి పాల్పడినందున ఎస్ఐ ఏ. మహేందర్ యాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమీషనర్‌కు, రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.... బాధితుడు బోడకుంట తిరుపతి తనకు అన్యాయం జరిగిందని తన భూమిని బోడకుంట శంకర్ అమ్మనివ్వడం లేదని మమ్ములను గత కొన్ని రోజుల నుండి సతాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పోలీస్ స్టేషన్‌కు వచ్చిఫిర్యాదు చేశారు. వివారణ చేపట్టిన అనంతరం నిజనిజాలు తెలుసుకున్న తర్వాతనే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ మహేందర్ యాదవ్ తెలిపారు.

## లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

*రామగిరి, జనవరి06, ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల లేడీస్‌క్లబ్ అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం బొమ్మల కొలువు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల లేడీస్‌క్లబ్ అధ్యక్షురాల్లు తన్నీరు శ్రీదేవి ఆధ్వర్యంలో సిఎస్‌సిఓ క్లబ్‌లో బొమ్మల కొలువు కార్యక్రమంను నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గోన్న సావాల్గే పల్లవి పాల్గోన్నారు. ఈలేడిస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సంస్కృతిని అద్దంపట్టేలా ఏర్పాటు చేసిన వివిధ దృశ్యాలు సంక్రాంతి లక్ష్మీ, భోగి మంటల బొమ్మలు, బతుకమ్మ, సమ్మక్క సారలమ్మ జాతర, యాదాద్రి ఆలయం, వినాయకుడు, సోలార్ ప్లాంట్, సైలో బంకర్, క్రషర్ నమూనాలు, వన్యప్రాణుల సంరక్షణ, పల్లె వాతావరణంలో వివిధ రకాల నమూనాలతో తెలంగాణ సంస్కృతి ఆకట్టుకునేలా ఏర్పాటు చేసినవాటిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని అద్దంపట్టేలా వివిధ బొమ్మలను అవగాహన కలిగేలా ఏర్పాటు చేసి చేయ్యడం ఆనందనీయమని అన్నారు. ఆనంతరం ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న సావాల్గే పల్లవిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్జీ1,2 లేడీస్ క్లబ్ అధ్యక్షురాల్లు పద్మ, సవిత, శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షురాలు రాధా, మందమర్రి ఏరియా అధ్యక్షురాలు లక్ష్మి, బెల్లంపల్లి ఏరియా అధ్యక్షురాలు స్వరూపారాణీ, అదే విధంగా వివిధ జీఎంల సతీమనులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గోన్నారు.

## కార్మికుల జీవితాలను చీకట్లోకి నెట్టేందుకు కేంద్రం కుట్ర

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం ద్వారా కార్మికుల జీవితాలను చీకట్లోకి నెట్టేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు కుట్ర చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. శుక్రవారం ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై బాయి బాట కార్యక్రమం జరిగింది. ముందుగా శ్రీకనకదుర్గా దేవి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం బాయిబాటలో భాగంగా మాట్లాడుతూ... సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఇలాంటి చర్యలకు కేంద్రం పాల్పడుతుందని అన్నారు. ఎంఎంటిఆర్ 15 యాక్ట్‌తో సింగరేణి అస్తిత్వం కొల్పోయే ప్రమాదం ఉందని, కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. వెంటనే ఎంఎంటిఆర్ 15 యాక్ట్‌ను రద్దు చేయాలని, సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఈ చర్యలను వెనక్కి తీసుకునేంత వరకు కార్మికులతో కలిసి మరిన్ని ఉద్యమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు జాహిద్ పాషా, దాసరి నర్సయ్య, ఎల్.వెంకటేష్, దాల వెంకటేశ్వర్లు, దూత శేషగిరి, మంద రమేష్, వద్దెపల్లి శంకర్ తదితరులున్నారు.

## పోతారంలో స్వచ్ఛ శుక్రవారం

**- పారిశుద్ధ్య పనులను పరిశీలన**

*ముత్తారం, ప్రభాతవార్త.*



మండలంలోని పోతారం గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది రోడ్లపై ఉన్న ప్లాస్టిక్, చెత్తా చెదారాన్ని తొలగించారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికను తీసివేశారు. వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాగా ఈ పనులను ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో వేణు మాధవ్‌తో కలిసి పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న మన ఊరు, మన బడి పనులను పర్యవేక్షించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ప్రజలు వారి ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, పంచాయతీ కార్యదర్శి జీవన్ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, ఆశా కార్యకర్త జోష్న తదితరులున్నారు.

## దళితుల భూములను కాపాడండి

**- అడిషనల్ కలెక్టర్‌కు ఓయు జెఎసి నేతల వినతి**

*ముత్తారం, ప్రభాతవార్త.*



మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో దళారీ నేతలతో ఆక్రమణకు గురవుతున్న దళితు భూములను కాపాడాలని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు టీఎస్ ఓయు జెఎసి అధికార ప్రతినిధి మంథని రమేష్ శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఖమ్మంపల్లి శివారులో 617, 618 భూమి మీద గత కొన్ని సంవత్సరాలుగా ఆధార పడి బతుకుతున్నామని, కొంత మంది దళారులు తమ భూమిని గ్రామ అవసరాల కోసం లాక్కోవాలని చూస్తున్నారని ఆ వినతి ద్వారా తెలిపారు. 6, 7వ విడత భూ పంపిణీలో దళితులకు 617, 618 అసైండ్ భూమి పట్టాలు ఇవ్వగా, వాటిని లాక్కునేందుకు చేస్తున్న చూస్తున్నారని తెలిపారు. గ్రామ అవసరాలకు ప్రభుత్వ భూమిని తీసుకోవాలని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతి అందించిన వారిలో అక్కపాక శంకర్, అక్కపాక సతీష్, మంతని కుమార్, నడిగొట్టు సదయ్య, మంతని సతీష్, అక్కపాక సమ్మయ్య, అక్కపాక స్వామి తదితరులున్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు అభినందనలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణాన్ని ఒడిఎఫ్ కేటగిరీగా ప్రకటించడంపై ఈ సందర్భంగా జగిత్యాలకు ఓడిఎఫ్++ హోదా పొందడంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు భాగస్వాములైన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ,ఈ సారి జగిత్యాల పట్టణ ప్రగతి,స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు పొందడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్స్ ఉన్నారు.

## వర్షకొండలో 'ధీర' కార్యక్రమం

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*

మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న భౌతిక, మానసిక పరమైన దాడులను గురించి వివరిస్తూ వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలిపారు. ఫ్రెండ్లీ టీచర్ మమత విద్యార్థులకు జీవన నైపుణ్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణప్రసాద్, మురళి, ఇమ్మానియేల్, లక్ష్మి, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపులో బూత్ కమిటీలు ప్రధాన పాత్ర పోషించాలి

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గెలిచి అధికారంలోకి రావాలంటే బూత్ కమిటీలు ప్రధాన పాత్ర పోషించాలని మాజీ ఎమ్మెల్యే సోమరాపు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి పట్టణ బూత్ కమిటీల, వివిధ మోర్చా సమావేశం బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకుడు సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల, శక్తి కేంద్రాల మహా సమ్మేళనం పట్టణంలోని నరేందర్‌రెడ్డి గార్డెన్స్‌లో నేడు ఉదయం 10గం.లకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్ట సమ్మేళనంలో శక్తి కేంద్రంలో వచ్చే బూత్ కమిటీలు భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశం బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం శక్తి కేంద్రం, బూత్ అధ్యక్షులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చెట్లపల్లి సుకేందర్‌గౌడ్, శీలం వేణు, చెట్లపల్లి మీనా, మర్రి పోచయ్య, దొనికెల నవీన్, సుంకెట విజయ్, బొడ్ల నాగేష్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పరిశీలించిన ఎంపిపి

**రామగిరి, జనవరి06, ప్రభాతవార్త**

మండలంలోని బేగంపేట్ ప్రభుత్వ పాఠశాల్లోని మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యత ప్రమాణాలను ఎంపిపి ఆరేళ్ళి దేవక్క శుక్రవారం పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ ప్రభుత్వ పాఠశాల్లో అమవులతున్న మధ్యాహ్నం భోజనంలో నాణ్యతలు ఉండటం లేదని పలువురు నుంచి ఫీర్యాదులు వచ్చాయని ఎంపిపి దేవక్క తెలిపారు. ఈక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాయినాథ్, డిఎల్‌పిఓ రాంబాబులతో కలిసి అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పాఠశాల్లో అమలైతున్న భోజన పథకంలో నాణ్యతలను పరిశీలించారు. అదే విధంగా బేగంపేట్, నవాబ్‌పేట్ గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిపి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రైయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లో విద్యాను అందివ్వడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకంను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. భోజన పథకంలో నాణ్యతలోపించకుండా విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. అదే విధంగా ఈగ్రామాల్లో గీతకార్మికులకు ఎక్కువగా ఉన్నారని, వారి ఉపాధి దృష్ట్యా ఈనర్సరీల్లో ఎక్కువగా గిరిగతాళ్ళను పెంచాడానికి ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామాల సర్పంచులు బుర్ర పద్మ, గాజుల ప్రశాంతి, ఎంపిఓ కాటం భాస్కర్, గ్రామాల కార్యదర్శులు అల్లి రాంమ్మోహన్, గుండరాత్రి శ్యాంప్రసాద్, నాయకులు ఆరేళ్లి కొమురయ్యగౌడ్, బుర్ర శంకర్‌గౌడ్, తదితరులున్నారు.

## గొల్లపల్లిలో ఐఎల్‌ప శిక్షణ కార్యక్రమం

### నిర్వహించిన సిడిపిఓ నర్సింగరాణి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్స్‌కి ఆశ కార్యకర్తలకు ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్ (ఐఎల్‌పి) శిక్షణ కార్యక్రమాన్ని సిడిపివో నర్సింగరాణి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఐఎల్‌ప 11,12,13,14 మాడ్యుల్స్‌కి సంబంధించి బలహీనమైన నవజాత శిశువులను గుర్తించడం,అదనపు ఆహారం సరైన సమయానికి మొదలు పెట్టడం,అతితీవ్ర లోప పోషణను గుర్తించడం నివారించడం,అనారోగ్యంతో ఉన్న శిశువులకు ఆహారం అందించడం అనే అంశాలపై ఈనెల 6,7 తేదిల్లో 2 రోజుల శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు మమత,జ్యోతి,హెల్త్ సూపర్వైజర్ ద్వారక,పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ లక్ష్మణ్,మండలంలో ఉన్న అంగన్వాడి టీచర్స్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఐజేయు-హెచ్143 మహసభ పోస్టర్ అవిష్కరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



తెలంగాణ యూనియన్ అప్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) మహాసభ వాల్ పోస్టర్‌ను శుక్రవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లలోని జర్నలిస్టు ఈ నెల 8న హైదరాబాద్‌లో జరిగే ద్వితియ మహాసభలను విజయంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్,లాయక్‌పాషా,రాచర్ల లక్ష్మినారయణ,ప్రవిణ్,మల్లికార్జున్,నవీన్, శ్రీకాంత్,మధు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

### - పద్మశాలి సంఘం అద్యక్షులు గోలి వెంకటరమణ

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 06, ప్రభాతవార్త :**



మార్కండేయ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సిరిసిల్ల పద్మశాలి సంఘం అద్యక్షులు గోలి వెంకట రమణ తెలిపారు. శుక్ర వారం పట్టణంలో పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం అద్యక్షులు వెంకటరమణ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో సభ్యులందరు మార్కండేయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడు రోజుల పాటు మార్కండేయ మహ యజ్ఞాలను సప్తహ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చివరి రోజున ఈ నెల 24న మార్కండేయ దేవాలయంలో మహయజ్ఞం, పూర్ణహుతి నిర్వహించాలని సభ్యులు చెప్పారని పెర్కోన్నారు. అదే రోజు సాయంత్రం స్వామి వారి శోభయాత్ర పట్టణంలో వేలాది మందితో పుర వీదుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మార్కండేయ జయంతి ఉత్సవాలలో పద్మశాలి కుల బాందవులు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని వెంకటరమణ కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి మండల సత్యం, కోశాదికారి కోడం శ్రీనివాస్, ఉపాద్యక్షులు గాజుల బాలయ్య, మోర రవి, సహయ కార్యదర్శి రాపెల్లి ప్రవీణ్, కార్యనిర్వహక కార్యదర్శి యెల్లె ఎల్లప్ప, మహిళా సంఘం అద్యక్షురాలు కాముని వనిత తదిరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోన్న సిఎం రిలీఫ్ పండ్

### - మున్సిపల్ 34వ వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్

**సిరిసిల్ల టౌన్, జనవరి 06, ప్రభాతవార్త :**



ఆర్థికంగా దెబ్బతిన్న వారి కుటుంబాలకు అండగా సిఎం రిలిప్ పండ్ నిలుస్తోందని మున్సిపల్ 34వ వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని కె లావణ్య 20 వేలు, కె దీప్తి 45 వేలు, వేముల గణేష్ 36 వేల 500, గద్దె శివకుమార్‌లకు 60 వేల రూపాయల చెక్కులను కౌన్సిలర్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కీర్తన మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో వైద్యం కోసం ఖర్చుల పాలై ఆర్థికంగా దెబ్బతిన్న వారి కుటుంబాలకు సిఎం రిలిప్ పండ్ అండగా నిలుస్తుందని తెలిపారు. చెక్కులు మంజూరుకు పూర్తి సహకారం అందించిన మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్గత ఉద్యోగాల భర్తీకి ఎంపిక పరీక్షలు

**రామగిరి, జనవరి06, ప్రభాతవార్త**



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను అర్హతగల అంతర్గత ఉద్యోగులతో ఎంపిక చేయడంకు సెంటీనరీకాలనీలోని ఎంవిటీసీ కార్యలయంలో పరీక్షలను శుక్రవారం అధికారులు నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఖాళీగా ఉన్న హెడ్‌చైన్ మెన్, చైన్‌మెన్, డంప్‌మెన్, ట్రిప్‌మెన్, చార్జర్ సేఫ్టీ ల్యాంప్, ఆఫీస్ అటెండెంట్, ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఈక్రమంలో అర్హతగల అంతర్గత ఉద్యోగులకు ఎంపిక పరీక్షలను నిర్వహించారు. కాగా ఈఎంపిక పరీక్షలను ఎస్ఓటూ జీయం సిహెచ్.వెంకటరమణ, ఏఎల్‌పి ఎస్ఓటూ జీయం బైద్య, ఓసిపి1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, ఏరియా సర్వే అధికారి జైనులబుద్దీన్, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, సర్వే అధికారి వెంకటేశ్వర్లు, సినీయర్ పిఓ నాగేశ్వర్‌రావులు, తదితరులు పరిశీలించారు.




## సైజింగ్ కార్మికుల కూలి రేటు పెంచాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సైజింగ్ కార్మికుల కూలి రేటు పెంచాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర కమిటి సభ్యుడు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికుల కూలి రేటు పెంచాలని సైజింగ్ బంద్ 14వ రోజు చేరుకుంది. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో విజయ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు దశరథం మాట్లాడుతూ నిత్యవసర దరల పెరిగినందున కార్మికుల కూలి రేటు పెంచాలని అన్నారు. సైజింగ్ యాజమానులు కూలి రేటు పెంచకుండ మొండి వైఖరితో ఉన్నారని అన్నారు. అధికారులు యాజమానులతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని, సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ ధర్నాలో కరీంనగర్ జిల్లా సైజింగ్ వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కిషోర్,రాము,సతీష్,కొమురయ్య,యుసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అలయలును పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పట్టణంలోని గంగమ్మ,మడేలేశ్వర,రామలింగశ్వర అలయాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య శుక్రవారం అలయను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21న జరిగే మఘమాసం జాతరకు అలయల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. లైటింగ్,రహదారుల ఏర్పాటును నిర్వహించడం జరగుతుందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బం దులు కల్గుకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పరిశీలినలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ దేవదాసు,దినేష్,పోచమ్మ తల్లి దేవాలయం దర్మకర్త కూర శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ ముదిగంటి రవీంధర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**




ఎన్నికల నినాదంగా యావర్‌రోడ్డు విస్తరణ మారిందని,ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ ముదుగంటి రవీంధర్ రెడ్డి పేర్కొన్నారు. యావర్ రోడ్డు విస్తరణ చేపట్టాలని శుక్రవారం రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం రాము,బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు,నాయకులు అక్కినపెల్లి కాశీనాథం,చంద సుగుణాకర్‌రావు,చీటి శేఖర్‌రావు, జనార్ధన్‌రెడ్డి, బిట్టు,జ్ఞానేశ్వర్, సతీష్, ధరూర్ గంగాధర్, బిక్షపతి,సురేష్,పిల్లి బాలకృష్ణ, వనమాల సత్య నారాయణ, గదసు భూమన్న,వేముల పోచమల్లు,టునికి అంజన్న,బోగ దేవన్న, సిరిపురం గంగారాం,సంపత్‌రావు,నరేంధర్ రాజు,ఒద్దపెల్లి మురళి, బండి సత్యనారాయణ, కట్ట విజయ్, నాగరాజు, వికాస్ రావు, ఐటీ సాయి, వినీత్, బొందుకూరి శ్రీనివాస్,నాయకులు కొలరాజు కుమార్,మొగ్రి విజయ్, సముద్రాల రాజశేఖర్,కంది రమేష్,మహేష్,కొత్తకొండ సాయికృష్ణ, ఇందిరానగర్ గణేష్,మామిడి మని,శశి,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమయన్వంతో పని చేయాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యేసాగర్‌రావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజవర్గం రాష్ట్రంలోనే నెంబర్ 1గా అభివృద్ధిలో ఉండేలా కృషి చేద్దామన్నారు. చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమయన్వంతో పని చేయాలని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను జూన్‌లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజవర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్ 10 రూ. కోట్ల నిధుల మంజూరీ చేశారన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పక్క భవనాల నిర్మిణానికి కృషి చేస్తానన్నారు. ఉపాధిహామీ పనుల్లో






భాగంగా వేసవి కాలంలో కాలువల మరమ్మత్తుల పనులను చేపట్టాలని సంబంధింత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయన్ని ఎస్సారెస్పీ క్యాంప్ స్థలంలోకి తరలించాలని మాదాపూర్ సర్పంచ్, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ కోరగా ప్రభుత్వ కార్యాలయాలు చేటే ఉండేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ పీటి స్వరూప, జిల్లారైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీడీవో నీరజ, తాసీల్దార్ రాజేష్, సర్పంచులు భాస్కరెడ్డి, మాల్లారెడ్డి, అంజయ్య, తుక్కారాంగౌడ్, సాయమ్మ, నర్సయ్య, ఎంపీటీసీలు, సుభాష్‌రెడ్డి, ప్రియంక, గంగాధర్, విజయ్, కోఆప్షన్ సభ్యుడు ఖాయ్యూం, పీఏసీఎస్ ఛైర్మెన్లు సింగిరెడ్డి నర్సారెడ్డి, బండి భూమగౌడ్, గడ్డం అదిరెడ్డి, జగన్‌మోహన్‌రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మండల సర్వసభ్య సమావేశంలో ఉద్రిక్తత

**- అక్రమ వెంచర్లపై బిజెపి ఎంపిటిసీలు నిరసన**

**- ఫ్లకార్డులు పట్టుకొని కింద బైఠాయింపు - నిరసన కారులను పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎంపీపీ పడగల మానస అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే బిజెపి ఎంపిటిసిలు భైరేని రాము, రాగుల రాజిరెడ్డిలు నల్ల చొక్కాలు ధరించి ఫ్లకార్డులతో శ్రీరాముని ఇనాం భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై, మండల పరిధిలో అక్రమ వెంచర్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోడియం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ఎంపీపీ పడగల మానస, అధికారులు ఎంత చెప్పినా ఎంపీటీసీలు వినకపోగా పోలీసులు జోక్యం చేసుకొని బిజెపి ఎంపీటీసీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అంతకు



ముందు నిరసన కరెక్ట్ కాదు, సభ సాగనిస్తారా మమ్మల్ని బయటకు పొమ్మంటారా అంటూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నిరసన చేపట్టి ఎంపీటీసీలతో వాగ్వాదానికి దిగారు. గత కొన్ని నెలలుగా అక్రమ వెంచర్లపై, ప్రభుత్వ భూములపై ఫిర్యాదు చేస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదంటూ తీవ్ర స్థాయిలో ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ వెంచర్ల వెనుక అధికార పార్టీ నాయకులు ఉన్నారనే చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడ్డారు. పోలీసులను పెట్టి స్టేషన్‌కు తరలించడం ఏంటని ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశంలో పోలీసులు కలగజేసుకోవడం ఇదే మొదటిసారి. అనంతరం కొనసాగిన సర్వసభ్య సమావేశంలో మండలంలో ఉన్న వివిధ సమస్యలపై, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పడగల మానస, ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్ సదానందం, ప్యాక్స్ ఛైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రాజిరెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# డిటిఎఫ్ క్రమశిక్షణ గల సంఘం

**- జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డి**

**- ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి**

**- డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర కార్యదర్శి శ్యామ్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** డెమాక్రెటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఒక క్రమశిక్షణ గల సంఘమని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో డిటిఎఫ్ రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను డిఈవో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పాటుపడుతుందని, దాంతో పాటు విద్యారంగం అభివృద్ధికి డిటిఎఫ్ నాయకులు కృషి చేయాలని సూచించారు. డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్, జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణలో ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదోన్నతులు, బదిలీల్లో జాప్యం వల్ల ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పరస్పర బదిలీల కోసం ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. 10వ తరగతి పరీక్షల విధానంలో మార్పులు, చేర్పులు చేస్తూ సవరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, విద్యారంగ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని శ్యామ్, రాంరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు నరేంధర్, రవీంధర్ రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, మురళి, నీలం సంపత్, మొగిలి, గంగరాజం, అబ్దుల్ రజాక్, రవీంధర్ రెడ్డి, రాజేంధర్, రాజ్‌కుమార్, హరికృష్ణ, సాగర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ల**

# పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 44 వేల టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు మైనారిటీ గురుకుల పాఠశాలల్లో 12 వేల పోస్టులు, ఎయిడెడ్ పాఠశాలల్లో 4900 టీచర్ల పోస్టులు, ఆదర్శ పాఠశాలల్లో 2000 టీచర్ల పోస్టులు, కస్తూర్బా పాఠశాలలో 1200 టీచర్ల పోస్టులు, ఖాళీగా ఉన్నాయి. ఇవి కాక ప్రభుత్వ పాఠశాలల్లో 4000 కంప్యూటర్ టీచర్ల పోస్టులు, 10,000 పిఈటి టీచర్ల పోస్టులు, 5000 ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్ల పోస్టులు 3000 లైబ్రేరియన్ టీచర్ల పోస్టులు, 4000 జూనియర్ అసిస్టెంట్ టీచర్ల పోస్టులు, 10000 అటెండర్ల పోస్టులు, ఖాళీగా ఉన్నవి. ఇంత పెద్ద ఎత్తున పోస్టుల అన్ని పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాధాకిషన్, బిసి జాగృతి సంస్థ జిల్లా ఇంచార్జి సీపతి రమేష్, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్మార్ట్, జిల్లా యువజన సంఘం కార్యదర్శి సిరిపురం శ్రావణ్‌కుమార్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి నాయకులు తిరుపురం శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.



# సెర్ప్ మహిళ సంఘాల సభ్యులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

**- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజియం అనిల్ కుమార్ కొలబరే**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** సెర్ప్ మహిళ సంఘాల సభ్యులు బ్యాంక్ రుణాలపై పొదుపుల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మహిళలు ఆర్థిక అక్షరాస్యతను సాధించిన సాధించినవారౌతారని తద్వారా ఖర్చులు తగ్గించి, పొదుపవులు కూడబెట్టుకొని ఆర్థికంగా ఎదిగి కుటుంబాన్ని మంచి స్థితిలో నిలిపేవారౌతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజియం అనిల్ కుమార్ కొలబరే అన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో నవత, నర్మద మహిళ గ్రామ ఐక్య సంఘాల సమావేశానికి ఆయన హాజరయ్యారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళ సంఘాల వారు క్రమం తప్పకుండా రుణాలు తీసుకోవడం, ప్రతినెల వాయిదాలు చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, తీసుకున్న ఋణాలతో పలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అలాగే వ్యక్తిగత ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు రూపి ఏటిఎం కార్డు తీసుకోవాలని, ఈ రూపి ఏటిఎం కార్డు ద్వారా 90 రోజుల్లో ఒక విత్‌డ్రాయల్ చేసుకున్న వారికి ప్రమాదభీమా ఇన్సూరెన్స్ కింద రూ. 2 లక్షలు, సాధారణ భీమా కింద రూ. 30 వేలు వర్తిస్తుందని, ఇది పూర్తిగా ఉచితంగానే ఆర్‌బిఐ కల్పించడం జరిగిందని, కావట్టి ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా ఈ రూపి కార్డును ప్రతి వారిఖాతా ఉన్న బ్యాంక్ ద్వారా



తీసుకోవాలని అన్నారు. జాబితాపూర్ గ్రామంలో మహిళ సంఘాల సభ్యులు హోం ఫుడ్ యూనిట్, సూపర్ మార్కెట్, వాటర్ ప్లాంట్, పలు కిరాణాలు, బట్టల షాపులు, హోటళ్లు, టైలరింగ్, మగ్గం, వర్క్స్ యూనిట్లు నిర్వహించడం పట్ల బ్యాంక్ అధికారులు ఆనందం వ్యక్త పరిచారు. లీడ్ బ్యాంక్ ట్రైనర్ మధుసూదన్, మండల సెర్ప్ ఎపియం వోదెల గంగాధర్, సర్పంచ్ అంకం మమత, ఎంపిటిసి చిట్టారి స్వప్న, సిసి పల్లెర్ల విద్యాసాగర్, విఒ అధ్యక్షురాల్లు శ్యామల, భాగ్యలక్ష్మి, విఒఏలు బి. లలిత, ప్రమోద్, అన్ని మహిళ సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- ఆడబిడ్డలకు పెద్దన్న సిఎం కేసీఆర్
- సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభివృద్ధి,ఆడబిడ్డల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్,రూరల్ మండలాలకు చెందిన 28 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 28 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావా వసంతసురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని,తల్లి గర్భం నుండి మొదలు పెడితే ఆడ పిల్లల పెళ్లి అయ్యి అత్తారింటికి వెళ్లే వరకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.మాతాశిశు రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి,సంక్షేమ పథకాలను





ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు.దేశంలోని పలు రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని,దేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి ఆడబిడ్డకు లక్ష రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.ఆశా,అంగన్‌వాడీలకు జీతాలు పెంచి ప్రజల కోసం వారి సేవలు ఉపయోగిస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల కూలీలు నేడు తెలంగాణలో ఉపాధి పొందుతున్నారని గుజరాత్ నుండి సైతం ఇక్కడికి వస్తున్నారని తెలిపారు.జెడ్పి చైర్పర్సన్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.జగిత్యాల నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి,సంక్షేమం కోసం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.పేదవారి ఇంట్లో పెద్ద కొడుకు కెసిఆర్అని,ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని,నాయకులను మరవకుండా ఉండి ప్రభుత్వానికి అండగా ఉండడం ప్రజల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలోఓ ఎంపిపి ములసపు లక్ష్మీ, జెడ్పిటిసి మహేష్, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్లు రవీందర్‌రెడ్డి,జుంబర్తి శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, ఉప సర్పంచ్‌ల ఫోరం మహేష్, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** హాస్టల్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట పట్టణంలోని బిసి సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌ను గురువారం రాత్రి 7 గంటలకు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యాం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానాన్ని బలోపేతం చేయడంలో ఎంతగానో కృషి చేసిందని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గాల్లో సాంఘిక, సంక్షేమ పాఠశాల ఏర్పాటు చేశారని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో నూతన విద్యా విధానం మార్పులు చేయడంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉంటుందని అన్నారు. హాస్టల్ విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి సూచించారు. గతంలో సాంఘిక, సంక్షేమ పాఠశాల చదువుకున్న విద్యార్థులు ఈనాడు అన్ని రంగాల్లో ముందున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా హాస్టల్ వార్డెన్ అందుబాటులో ఉండాలని వారికి గుర్తు చేశారు. హాస్టల్ విద్యార్థులకు భోజనాన్ని అందించాలని వారికి సూచించారు. వద్దతి ప్రకారం మెనును అమలు చేయావలసిందిగా వారికి ఆదేశాలు ఇచ్చారు. హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన మేము వెంటనే స్పందిస్తామని విద్యార్థులకు స్థానిక జడ్పిటిసి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మైన మహేందర్, క్రాంతి కుమార్, బాబు, శ్రీనివాస్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షమ శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కరీంనగర్‌లోని మంత్రి నివాసంలో కలిసి ఆయనను పరామర్శించారు.ఇటీవల మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించి,సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ వెంట జగిత్యాల డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,చొప్పదండి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఉన్నారు.

# లాభసాటి వ్యవసాయం చేసేందుకు రైతులు నూతన పంటలను సాగు చేయాలి

- జిల్లా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు ఆదిరెడ్డి, జగన్మోహన్

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** లాభసాటి వ్యవసాయం చేసేందుకు రైతులు నూతన పంటల సాగుకు ముందుకు రావాలని, ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాగాలు గడించవచ్చని జిల్లా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు ఆదిరెడ్డి, జగన్మోహన్ తెలిపారు. మండలంలోని గుండారం గ్రామంలో పలువురు రైతులు సాగు చేసిన ఆయిల్ పామ్ పంటల క్షేత్రంలో శుక్రవారం నిర్వహించి అవగాహన సదస్సులో ముఖ్య అతిథులు వారు పాల్గొని మాట్లాడారు. తక్కువ శ్రమ ఉండే ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు చాలా ప్రయోజనం ఉంటుందని, ఒకే పంటను సాగు చేయకుండా పంట మార్పిడి విధానాన్ని ప్రతి ఒక్క రైతు అవలంబిస్తే భూమి యొక్క సారం కూడా పెంపొందిది అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఒకవైపు చేస్తూనే అంతర పంటలను కూడా ఆ భూముల్లో సాగు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు, సాగు విధానం, పంట దిగుబడి తదితర విషయాలపై వివరించడంతో రైతుల సందేహాలను తీర్చారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త భాస్కర్, సర్పంచ్ ఆకుల ఓదెలు, ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, ఆర్ఎస్ఎస్ గ్రామ కో ఆర్డినేటర్ బొల్లపల్లి శంకర్ గౌడ్, ఏఈవో అజ్మీరా సురేష్ నాయక్, తిరుమల ఆయిల్ కంపెనీ సీఈవో కేశ కళ్యాణ్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ మిడిదొడ్డి అనిల్, అబ్బేంగుల రాజు తదితరులున్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అర్హులకు అవగాహన కల్పించాలి

- లబ్ధిదారుల ఎంపికకు లాటరీ తీయడంలో ఆంతర్యం ఏమిటీ....?
- కాంగ్రెస్ పాలనలో అర్హత ప్రాతిపదికన ఇళ్లు కేటాయించాం...
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం
- ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలి - వివిధ దశల్లో నిలిచిన ఇళ్ల లబ్ధిదారులపై
- ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోంది - సగంలో నిలిచిన 1676 ఇళ్లు పూర్తి చేసేందుకు
- రూ.50 కోట్లు మంజూరు చేయడం ప్రభుత్వ బాధ్యత..
- వికలాంగులు 60 ఏళ్లు పైబడిన వారికి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇల్లు కేటాయించాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో అర్హత ప్రాతిపదికన ఇల్లు లేని 4000 మంది నిరుపేదలకు ఎంపిక చేసి,ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు కేటాయించామని,ఇల్లులేని నిరుపేదల కోసం శాశ్వత గృహ నిర్మాణం కోసం ఊరూరా భూములు సేకరించి,ఇళ్లు నిర్మించి ఇచ్చామని,ఇందిరమ్మ పాలనను ఆదర్శంగా తీసుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జగిత్యాల పట్టణ నిరుపేదల కోసం మల్యాల మండలం నూకపల్లిలో సుమారు 120 ఎకరాల్లో 4000 ఇళ్లు కేటాయించామని ఎమ్మెల్సీ అన్నారు.కుల,మతాలకు అతీతంగా ఇల్లులేని నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేశామని,కాంగ్రెస్ పాలనలో కేవలం ఇళ్ల నంబర్ కేటాయింపు కోసం మాత్రమే లాటరీ పద్ధతి నిర్వహించామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.ఇళ్ల నిర్మాణం కోసం లే అవుట్ చేసి,విద్యుత్ లైన్లు వేసామని,నీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకులు నిర్మించామని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన 4000 ఇళ్లలో 1676 ఇళ్లు వివిధ నిర్మాణాల్లో నిలిచిపోగా,2324 ఇళ్లు నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు.జగిత్యాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా నాలుగేళ్ల క్రితం 4000 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారని,2018లో అప్పటి మంత్రి కెటిఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని,నాలుగేళ్లు గడుస్తున్నా నేటికి పూర్తి చేయలేదని విమర్శించారు.నిలిచిపోయిన ఇళ్లు పూర్తి చేసుకునేందుకు నిధులు మంజూరు చేయకుండా లబ్ధిదారులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందన్నారు.నూకపల్లిలో లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించినా నిర్మాణ



పనులు ప్రారంభించని 2324 మందికి డబుల్ బెడ్‌రూంల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లాటరీ తీయాల్సిన అవసరం ఏముంది...?

అధికారిక లెక్కల ప్రకారం జగిత్యాల పట్టణంలో 5600 మంది డబుల్ బెడ్‌రూం ఇంటికోసం ధరఖాస్తు చేసుకోగా,అధికారులు 3459 మందిని అర్హులుగా గుర్తించారని,జగిత్యాల అర్బన్ హౌజ్ కాలనీలో 4500 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తున్నారని,అర్హులకు అవసరమైన ఇళ్లు అందుబాటులో ఉన్నా లాటరీ తీస్తూ లబ్ధిదారులను ఎందుకు ఆందోళనకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.లాటరీ ఎంపికలో ఇళ్ల కోసం ప్రశ్నించిన మహిళలపై ఆడబిడ్డలు అని కూడా చూడకుండా పోలీసులు లాఠీచార్జ్ చేయడం ఏమిటనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల్లో ఆందోళన తొలగించేలా ఇళ్ల కేటాయింపు నిర్వహించి,మిగిలిన ఇళ్లకు ధరఖాస్తు స్వీకరించి,అవసరమైతే లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని జీవన్‌రెడ్డి అన్నారు.వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్లు పూర్తి చేసుకునేందుకు ఒక్కో ఇంటికి రూ.3 లక్షల చొప్పున రూ.50 కోట్లు మంజూరు చేయాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి బండ శంకర్,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,తాటిపర్తి దేవేందర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్,మున్నా,రమేష్‌రావు,నక్క జీవన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,రఘువీర్ గౌడ్ పాల్గొన్నారు.

# భూ కుంభకోణానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడలో భూకుంభకోణానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం వేములవాడ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు వేములవాడలో 100 కోట్ల భూకుంభకోణం జరిగిందని చెప్పి వాటికి సంబంధించిన వివరాలు బయటపెట్టకుండా భూ కుంభకోణం చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా పరాయి దేశమైన జర్మనీ వెళ్లిపోయాడని ఆరోపించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని లే అవుట్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకొని, వాటిని కాపాడాలని లే అవుట్ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కూడిన పూర్తి ఆధారాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జి.అన్వేష్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుమారు నెల రోజుల క్రితం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు 100 కోట్ల కుంభకోణం జరిగిందని, అధికార పార్టీలో ఉంటూ ఆరోపణ చేయడమే కాకుండా వాటిని నిరూపించకుండా, భూకబ్జా దారులపై అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై నిందారోపణలు చేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని, మమ్మల్ని బదనాం చేసి రాబోవు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, వేములవాడ మున్సిపల్ పరిధిలో గల సుమారు 140 గుంటల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పూర్తి ఆధారాలతో మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, పెట్టి భూ కబ్జాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని, మేము ఫిర్యాదు చేసింది కేవలం 30 శాతం మాత్రమేనని ఇంకా 70 శాతం అక్ర మాలు జరిగాయని వాటిపై అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే బయట పెట్టాలని లేని యెడల అట్టి వివరాలను కూడా మేమే వెలుగులోకి తెస్తామని ఆయన అన్నారు. విద్యుత్ సహకార సంస్థ(సెస్)లో కూడా అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ చేసి వడ్డీతో సహ రికవరీ చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకట స్వామి, చిలుక రమేష్, కొమురయ్య, చంద్రగిరి శ్రీనివాస్, నంగ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త :
రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక చేసే కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రారంభం జరిగిందన్నారు. ముఖ్య నాయకులందరితో సమావేశమై ఈ మండలానికి నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి సూచనలు తీసుకోవడం జరిగింద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2024లో కేంద్రంలో జరిగేటువంటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావ డానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ ప్రజా వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వం ప్రజా వైఫల్యాలను ఇప్పటికే ప్రజల పక్షాన అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రోడ్డుపై ధర్నాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడం జరిగింద న్నారు. అదే స్ఫూర్తితో రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి, బోయిన పల్లి మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనకయ్య, నాయకులు పులి సత్యం, బండారి శేఖర్, నేతికుంట జలపతి, ఇందూరి మధు, ఆవారి రమేష్, లింగారెడ్డి, దారం చంద్రం, కనకరాజుతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ బందోబస్తు మధ్య యువతి అంత్యక్రియలు

రుద్రంగి, ప్రభాతవార్త :
రుద్రంగి మండలం సర్పంచ్ తండా గ్రామానికి చెందిన వివాహిత హైదరాబాద్‌లో గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సర్పంచ్ తండా గ్రామానికి చెందిన సర్పంచ్ రమణయ్యకు కుమారుడు మాలోతు ప్రసాద్‌కు దర్పల్లి గ్రామానికి చెందిన మంజులతో దాదాపు 2 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి 14 నెలల బాబు ఉన్నాడు. వీరిద్దరూ హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ప్రసాద్ హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. కాగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో హైదరాబాద్‌లోని ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసు కున్న మంజుల కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని హకీంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మృతురాలి భర్త ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికితరలించారు. మంజుల మృతి విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబ సభ్యులు రుద్రంగి మండలంలోని సర్పంచ్ తండా ప్రసాద్ ఇంటికి భారీ ఎత్తున చేరుకోవడంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో



చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి ఎస్ఐలు పోలీసు దళాలతో భారీగా మోహరించారు. కాగా శుక్రవారం పోలీసులు భారీ బందోబస్తు మధ్య మృతురాలికి అంత్యక్రియలు నిర్వహించారు.

# శివదీక్ష అన్నదాన సత్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్‌లో శ్రీపార్వతీ రాజరాజేశ్వర శివదీక్షా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన శివదీక్షా అన్నదాన భవనాన్ని ట్రస్ట్ సభ్యులు, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011లో భవన నిర్మాణం ప్రారంభమైందని, దాదాపు 12 సంవత్సరాల తర్వాత దాతల సహకారంతో రెండంతస్థుల భవనం పూర్తయిందన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన దాతలు, వ్యాపారులు, పట్టణ ప్రజలు, ట్రస్ట్ సభ్యులు మచ్చ కిషన్, చేపూరి రవి, రాపెల్లి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మీరాజం, స్థానిక కౌన్సిలర్ గోలి మహేష్, ట్రస్ట్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు



వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శుక్రవారం నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు శంకర్ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారివెంట ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- ఎంపీపీ పడగల మానస



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా వారికి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు కృషిచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చాలామంది పేదలకు ఆర్థికంగా లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి రమణారెడ్డి, మండల ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు సద్ది రోజ, మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, మైనార్టీ నాయకులు హమీద్, నేరెళ్ల అనిల్‌గౌడ్, మహేందర్, బండారి మల్లికార్జున్, రమణ, పసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని 19 వాహనాలు సీజ్ చేసిన పోలీసులు



వేములవాడ, ప్రభాతవార్త :
జిల్లాఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ సిఐ వెంకటేష్, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 19 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా వాహన ధృవీకరణ పత్రాలతో పాటు నెంబర్ ప్లేట్‌లను సక్రమంగా పెట్టుకోవాలని, నెంబర్ ప్లేట్లలో ఏ ఒక్క అక్షరం తీసేసినా చట్టప్రకారం చర్యలు తీసుకుని చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేములవాడ స్పెషల్ డ్రైవ్ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దిలీఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మూగజీవి ప్రాణం కోసం తల్లడిల్లిన నేతలు.

- చివరకు ప్రాణం విడిచిన వానరం..
- వానరానికి అంత్యక్రియలు నిర్వహణ



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వానరాన్ని స్థానిక వెటర్నరీ హాస్పిటల్‌కు చిన్నలింగాపూర్ ఎంపీటీసీ బైరినేని రాము, గజభీంకార్ సంతోష్‌లు తరలించి మానవత్వాన్ని చాటారు. ఈ క్రమంలో వానరం చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణం విడిచింది. ప్రాణాలు కోల్పోయిన వానరానికి బిజెపి నాయకులు సంతోష్ అంత్యక్రియలు నిర్వహించారు. ఓ మూగ జీవి ప్రాణాల కోసం తల్లడిల్లిన నేతలను పలువురు అభినందించారు.

# కేసీఆర్ పరిపాలన వల్లే రాష్ట్రం అప్పుల పాలవుతుంది

**- ప్రజాస్వామ్య పాలనే బిజెపి లక్ష్యం**
**- మానకొండూరు నియోజకవర్గం బిజెపి పాలక్ ఎర్రం మహేష్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్ర సిఎం కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల జరుగు తున్న పరిపాలనతోనే తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని మానకొండూరు నియోజకవర్గం బిజెపి పాలక్ ఎర్రం మహేష్ ఆరోపించారు. ఈనెల 7న నియోజకవర్గం వారిగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరగబోయే బూత్ సమ్మేళన కార్యక్రమ సమీక్ష లో భాగంగా పర్లపల్లి లోని బూత్ కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో పార్టీ పటిష్టంగా ఉండాలంటే బూత్ స్థాయి కార్యకర్తల పరితీరే ప్రధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక ప్రభుత్వం గద్దె దిగాలంటే ప్రజాస్వామ్య వాదులంతా ఏకం కావాలని కోరారు. గడీల పాలన ను తరలిమేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ జనంమమేకమవుతూ ప్రజా సంగ్రామ యాత్ర పేరిట ఇప్పటికే 1500 కిమీల పైగా పాదయాత్ర చేశాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని కార్యకర్తలందరూ బాధ్యత యుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజక వర్గాల్లో ఏకకాలంలో జరిగే బూత్ సమ్మేళన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా వర్చువల్‌వేదికగా మాట్లాడతారని తెలిపారు. మండలంలోని అన్ని బూత్ కమిటి అధ్యక్షులు, సభ్యులు, వివిధ స్థాయి పదాధికారులు అందరూ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రభారీ గడ్డ ఎడ్ల రమేష్, కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, కీసర సంపత్, గట్టు రాజు, కార్యకర్తలు పిట్టల మహేష్, కీసర గోపాల్, మూడపల్లి సమ్మయ్య, సంపత్ చారి, శ్రీకాంత్, మధు, శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల తిరుపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నుస్తులాపూర్ గ్రామ పంచాయతీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. దీనిలో భాగంగా శుక్రవారం సర్పంచ్ రావుల రమేష్ నూతన భవనాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేస్తూ మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ భవనాన్ని జనవరి 26లోపు పూర్తి చేసి రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్‌డి తాజుద్దీన్, వార్డు సభ్యులు గట్టయ్య, వంగాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధీలోని అమలు చేస్తున్న వివిధ స్కీములను పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మల్యాల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ స్కీములు ద్వారా సేవలందిస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంతో పాటుగా రాష్ట్రం స్కీంలను తొలగించి వర్కర్లను రోడ్డు పాలన చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. స్కీం పరిధీలోని వర్కర్లను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్ ను కార్మిక చట్టాల పరిధీలోకి తీసుకువచ్చే 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని వారు ఈ సందర్భంగా అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు కటకం రజిత, స్వప్న, రత్నకుమారి, లక్ష్మి, జలజ, వసంత, గంగ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మండల యాదవ సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్ ఎన్నిక

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల యాదవ సంఘం అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన సంఘ శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా గుడిపేట సర్పంచ్‌గా కొనసాగుతున్న గొట్టే హనుమాండ్ల యాదవ్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మండల యాదవ సంఘంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులుగా గడ్డం నాగరాజు యాదవ్, కడువ మధు యాదవ్, కార్యదర్శిగా చర్ల తిరుపతి యాదవ్, కోశాధికారిగా గొట్టే నరేష్ యాదవ్, రైటర్‌గా సంఘ సత్యనారాయణ యాదవ్‌లు ఎన్నికైనట్లు అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.

## టీఎన్‌జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో గల ఇరిగేషన్ కార్యాలయంలో టీఎన్‌జీవో ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్ ను ఈఎన్సి శంకర్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఉద్యోగులందరూ ఐఖ్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. సంఘాలు భవిష్యత్తులో కార్యచరణ ప్రకటిస్తే అందరూ సంఘటీతంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై త్వరలో కరీంనగర్ నుండి మరో ఉద్యమం ప్రారంభం కానుందని అందరూ సంఘటీతంగా ఉండాలని, సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ శంకర్, టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్, జిల్లా కార్యదర్శి దారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుల సంఘం లక్ష్మణ రావు, జిల్లా ఈసి మెంబర్ సరిత, యూనిట్ ప్రధాన కార్యదర్శి అంబటి నాగరాజ్, నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యూనిట్ ట్రెజరర్ పుప్పాల అశోక్‌రెడ్డి, కయ్యం శ్రీనివాస్, యుగేందర్ రెడ్డి, పత్తెం శ్రీనివాస్, ధనలక్ష్మి, ఫోర్త్ క్లాస్ అధ్యక్షులు బుర్ర రాజయ్య, కార్యదర్శి చిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి గ్రానైట్ అందజేసిన ఎంపి బండి సంజయ్ కుమార్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని జమ్మికుంటలో నిర్మిస్తున్న నూతన ఆలయం శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గ్రానైట్ అందజేశారు. జమ్మికుంట పట్టణ పరిధీలోని శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి జీర్ణోధారణ అనంతరం ఆలయం ఆగస్టు 21న ప్రారంభించి, నూతన ఆలయం నిర్మించినప్పటికి అది ఈ జనవరి 22,23,24 తేదిల్లో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున, ఈ ఆలయానికి గ్రానైట్ అవసరం ఉందని ఎంపి బండి సంజయ్ కుమార్ కు తెలుపగానే 2100 ఫీట్ల గ్రానైట్ ను సుమారుగా ఒక లక్ష యాభై వేల ను బండి సంజయ్‌ను పంపియ్యడం చాలా సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ కమిటి ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. వారికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## షాదీఖానా భూమిని కాపాడాలని ఆర్‌డివోకు వినతి పత్రం సమర్పించిన ముస్లీం మైనార్టీ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణంలో భూ బకాసురుల చేతిలో భూకబ్జాకు గురైన ముస్లీం మైనార్టీ షాదీఖానా భూమి సర్వేనెంబర్ 629ను కాపాడాలని శుక్రవారం ముస్లీం మైనార్టీ నాయకులు ఆర్‌డివో హరిసింగ్‌కు వినతి పత్రం సమర్పించారు. గతంలో హుజురాబాద్ డివిజన్ ఉప ఎన్నికల సమయంలో మంత్రి హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ జమ్మికుంట ముస్లిం మైనార్టీలకు షాదీఖానా భూమి సర్వే నెంబర్ 629 ముస్లీంకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ భూమి కబ్జాకు గురైందని ముస్లీం సోదరులు జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరికి, నగర పంచాయతీ కమీషనర్ సమ్మయ్య కి చెప్పడం జరిగిందన్నారు. 31.12.2022 డిసెంబర్‌న ఎమ్మార్వో బండి రాజేశ్వరి తమ వెంట ఆర్‌ఐలు తిరుపతి, సంతోష్‌లు తీసుకుని వచ్చి విచారణ చేసి మైనార్టీలకు కేటాయించిన షాదీఖానా బోర్డును పెట్టగలరని సూచించారు. మరుసటి నాలుగు రోజుల తర్వాత రాత్రికి రాత్రి ఎవరో వచ్చి ఈ భూమి మాది అని ప్లెక్సీ అంటించారని ముస్లీం సోదరులు తమ ఆవేదనను అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గుల్జర్ మసీద్ సదర్ సాబ్, మొహమ్మద్ మీర్ సేన్, ఎంఎ ఫిరోజ్ జానీ, రుస్తుం, పర్వేజ్, సజ్జు, ముఖిద్ అహ్మద్, ఫయాజ్, మహమ్మద్ మౌజన్, సలీం భాయ్, సమీర్, కదిరిమియా, ఉబేదుల్లా, బాబా మియా, జమీర్, సైఫ్, మునీర్, షానవాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో గల ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుత పోటీ ప్రపంచ తరుణంలో తెలంగాణలో పల్లెలు పండుగలకు, సంస్కృతికి నిలయమైనవని, అందులో పల్లెల్లో అత్యంత వైభవంగా జరిగే పండుగ పట్ల తెలంగాణ సంస్కృతిని, ప్రాముఖ్యతను మరింత పెంచవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు సంక్రాంతి శోభను విరజిల్లేలా పతంగులు ఎగురవేసి పిండి పదార్థాలతో, గంగిరెద్దు ఆటలు, రంగవల్లులు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేము చెప్పిన కండీషన్స్‌కి ఒప్పుకుంటేనే అండర్ బ్రిడ్జి వేయండి

**- మండల రైతుల వాదన**

**-అండర్ బ్రిడ్జి నిర్మించే స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ, రైల్వే అధికారులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండల కేంద్రంలో ఉన్న 23 గేటు నెంబర్ అండర్ బ్రిడ్జి రెండు సంవత్సరాల కిందటనే ప్రతిపాదనతో పాటు సాంక్షన్ కావడం జరిగింది. రైతుల అభ్యంతరాల మేరకు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టలేదు. మొదలు పెట్టాలని ఉద్దేశంతో శుక్రవారం స్థలాన్ని ఆర్డీఓ, రైల్వే అధికారులు పరిశీలించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణమయ్యాక రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి అధికారులను నిలదీయగా రైతులు కూడా సర్పంచ్‌కి మద్దతు తెలియజేసి రైతులు కూడా మాకు చేనులోకి వెళ్లడానికి చాలా ఇబ్బందులు



ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని అధికారులను ప్రశ్నించడం జరిగింది. అంతేకాకుండా ఇంతకు ముందు రైతులు పొలాల్లోకి వెళ్లే ఇంకో గేటు మూసి వేయడంతో ఇప్పుడు ఈ అండర్ బ్రిడ్జి కింద నుంచే వెళ్లే పరిస్థితి ఉందని దాదాపు తలమడుగు గ్రామస్తుల వేల ఎకరాల భూమి గేటు దాటాకే ఉందని, ఆ గేటును కొంతకాలం కింద మూసివేసి గేటును మళ్లీ తీయాలి లేదా అక్కడ చిన్న బ్రిడ్జి లాంటిది కట్టించాలని అండర్ బ్రిడ్జి వేశాక రెండు రహదారులు ఉన్నాయి. వాటికి కూడా వెళ్లడానికి సరైన రహదారిని రైతులకు కల్పించాలని పేర్కొన్నారు. ఇలా చేయని యెడల మాకు బ్రిడ్జి వద్దంటూ రైతులు వాపోయారు. ఆర్డీఓ రమేష్ రాథోడ్‌తో ఎస్ఎస్పీ అధికారి శ్యాంబాబు, ఏడీ ఈఎన్ శ్యామ్ , సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీటీసీ చంటి, వీడీసీ చైర్మన్ అసం రవీందర్, నంద్యాడ్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# హాలో జర్నలిస్టు.. చలో పటాన్ చెరు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఈనెల8,9,10 తేదీలలో హైదరాబాద్‌లోని పటాన్‌చెరులో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (హెచ్143) రాష్ట్ర మహాసభలను, ఐజేయూ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. ఈనెల 8న ఉదయం 6.30గంటలకు ఆదిలాబాద్ నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి వెళ్లనున్నారని, పట్టణ, మండల విలేకరులంతా హాజరు కావాలని తిరిగి రాత్రికి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈమేరకు గోడ పత్రులను టీయూడబ్ల్యూజేహెచ్ 143 ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షులు బేత రమేశ్ మాట్లాడారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అనుసరిస్తున్న జర్నలిస్టు అనుకూల విధానాలు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని జర్నలిస్టు యూనియన్‌లను ఆకర్షిస్తుండడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో జరగనున్న ఈ ప్లీనరికి భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

# భక్తులతో కిటకిటలాడిన నారాయణ బాబా ఆలయం

**-ఘనంగా సంత్ సద్గురు నారాయణ బాబా ఆలయ వార్షికోత్సవం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక మార్గమే ప్రశాంతతకు తొలిమెట్టు అని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు.





తలమడుగు మండలంలోని పల్సి(బి) తండా గ్రామంలో వెలసిన సంత్ శ్రీ సద్గురు నారాయణబాబా 27వ అఖండ హరినామస్మరణ పురస్కరించుకొని గ్రామంలో నారాయణ బాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శ్రీ సంత్ సద్గురు నారాయణ బాబా మనలాంటి మామూలు మనిషిని ప్రతిరోజు దైవ మార్గంలో ఉంటూ ఆయనే మనకు మార్గదర్శిక అయ్యి మన కష్టసుఖాల్లో పాలుపంచుకొని భక్తులకు కష్టాలు రాకుండా చూసుతన్న నారాయణ బాబాను ప్రతి ఒక్కరూ వేడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంగూర్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఆర్డీఓ రమేష్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, నారాయణ బాబా సంస్థాన్ అధ్యక్షులు కిషన్ మహారాజ్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వన్నెల అశోక్, సర్పంచులు ఆనంద్, రాంబాయ్, నాయకులు ప్రకాష్, జావిద్, పోచ్చన్న, గజానంద్, సంతోష్, వెంకటిరెడ్డి, పల్లవి, సత్యనారాయణ, మహేష్, మాదవరావు పాల్గొన్నారు.

# తాంసిలో టీఎల్ఎం మేళా

**-మేళాను సందర్శించిన డీఈఓ**

తాంసి, ప్రభాతవార్త:

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంచేందుకు టీఎల్ఎం మేళా ఉపయోగపడుతుందని తాంసి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు ముఖ్య అతిథిగా హాజరై డీఈఓ ప్రణీతతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ ప్రణీత మాట్లాడారు. తరగతి గదుల్లో సులభమైన అభ్యసనానికి టీఎల్ఎం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వప్న, రత్న ప్రకాష్, కప్పర్ల సర్పంచ్ కేమ సదానందం, నాయకులు అరుణ్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, కిష్టన్న, రాజన్న, సంజీవ్‌రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# స్కీమ్ వర్కర్ల సమస్యలుపరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే 72 స్కీమ్స్‌లో పని చేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న విమర్శించారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీమ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని నిరసనలో భాగంగా ఇంద్రవెల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అత్యంత పేదలకు విద్య, వైద్యం, పోషక ఆహారం ఉపాధి అందించడానికి ముఖ్యమైన పథకాల్లో పని చేస్తున్న వర్కర్ల సమస్యలను కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. వారి సమస్యలు పరిష్కరించేంత వరకు సీఐటీయూ రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఎస్. కళావతి, ఎం. అనసూయ, ఎం. రాధ, సంగీత, ఎం. మంజుల, బి. దేవుబాయి, డి. భాగ్యమ్మ, పి. రాధ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు దళిత బస్తీ అందించండి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ఎంతో ఆలోచించి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినటువంటి దళితబస్తీ పథకం కింద మావల



గ్రామంలో ఉన్న నిరుపేద దళితులకు భూమిలేని పేదలకు ఇవ్వాలని యువ నాయకులు గాలిపెల్లి నాగన్న ఆధ్వర్యంలో దళిత మహిళలు మావల సర్పంచ్‌ను కోరారు. భూములు అమ్మడానికి ఏదీ లేవని అమ్మేవారిని తీసుకొస్తే తీర్మానం ఇస్తానని సర్పంచ్ గతంలో హామీ ఇచ్చారు. శుక్రవారం తీర్మానం గాలిపెల్లి నాగన్న మహిళలు తీసుకు వెళ్లి సర్పంచ్ తిరస్కరించావలని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టించుకోని మావల గ్రామంలో ఉన్న నిరుపేదల కుటుంబాలకు మూడు ఎకరాల దళిత బస్తీ, దళితబంధు పథకాలను అందించాలని నాగన్న కోరారు.

# పోలింగ్‌బూత్ కమిటిసమావేశంను విజయవంతం చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కె కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో జరిగే బూత్ అధ్యక్షుల వర్చువల్ మీటింగ్‌లో ప్రతీ పోలింగ్ బూత్ కమిటి సభ్యులు మొత్తం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, ఉపాధ్యక్షులు కమల్ నయన్, జిల్లా కార్యదర్శులు రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ అలివేలు, విలాస్, టౌన్ అధ్యక్షుడు అరవింద్, దళిత మోర్చ అధ్యక్షుడు రాచకొండ సాగర్, ఓబీసి అధికార ప్రతినిధి అమరవేణి నర్సా గౌడ్‌లు పాల్గొన్నారు.

# వైభవంగా జంగుబాయి వేడుకలు

**కెరమెరి,ప్రభాతవార్త :** ఆదివాసి కొంగుబంగారం జంగుబాయి మహాపూజ సంస్కృతి, సంప్రదాయాలతో శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, మాజీ ఎంపి గొడం నగేష్, ఐటిడిఏ చైర్మన్ కనక లక్కేరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటి నాయకులు వారికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించగా ఆదివాసీలు సంప్రదాయ వాయిద్యాలతో వేడుకలకు తీసుకొచ్చారు. అనంతరం 8 గోత్రాల కటోడాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపూజలో పాల్గొని పూజలు చేశారు. హాజరైన అతిథులకు కమిటి నాయకులు సంప్రదాయ రుమాలు కట్టి సభ వేదికపై ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, పీఓ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివాసి సంప్రదాయం చాల గొప్పదని, నెల రోజుల పాటు జరిగే వేడుకలకు ఎలాంటి లోటు ఏర్పడకుండా చూస్తామన్నారు. ప్రతీ రోజు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుండడంతో ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్,పీఆర్ అధికారులతో రహదారికి మరమ్మతులు చేశామని, భక్తుల సౌకర్యార్థం పైప్‌లైన్‌ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రస్తుతం మరుగుదొడ్ల పనులు సైతం కొనసాగుతున్నాయని వచ్చే యేడాదికి విద్యుత్, శాశ్వతమైన రహదారి ఆలయంకు సంబంధించిన భూమికి హక్కు పత్రాలు వంటి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అమ్మవారి వేడుకలకు తెలంగాణ ప్రభుత్వం యేటా అందించే రూ. 10 లక్షలతో పాటు హుండీలో వచ్చే డబ్బులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని తెలంగాణ, మహారాష్ట్ర భక్తులను కోరారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపి గొడం నగేష్, ఐటిడిఏ చైర్మన్ కనక లక్కేరావులు మాటా ్లడుతూ ఎలాంటి వివాదాలకు తావ్వికుండా భక్తులు ఇరు రాష్ట్రాల ఆదివాసీలు వేడు కలను గనంగా జరుపు కోవాలని అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని పరిరక్షిస్తూ, ఆచార వ్యవహారాలను వచ్చే తరాలకు అందించేలా చూడాలని తెలిపారు. నిత్యం అమ్మవారి సేవలో ఉండే 8 గోత్రాల కటోడాలకు ఆలయ ప్రాంగణం గృహాలు మంజూరుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో అనేక సమస్యలుంటే టొప్లకస వద్ద కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మించి రవాణ సౌకర్యం కల్పించడంతో పాటు సోలార్ ల్యాంప్‌లను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటి నాయకులు అధికారులు,ప్రజా ప్రతినిధులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీడీ మణమ్మ, ఎంపిపి పెందూర్ మోతీరాం, ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, ఎంపీవో సుదర్శన్, ఎస్ఐ వెంకటేష్, నాయకులు జాకు, మరప బాజిరావ్, ఆత్రం లక్ష్మణ్‌రావు, దౌలత్‌రావు, రాయిసిడాం జంగు తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లను గర్భిణిలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసిల ఫారం జిల్లా అధ్యక్షుడు అరిగేలా నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలలో రక్తహీనతత తగ్గించటంతో పాటు పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం కేసిఆర్ ఈ పథకంను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకం కింద కేసిఆర్ పౌష్టికాహార కిట్‌లను 17 మంది గర్భిణీ స్త్రీలకు అందజేశారు. అనంతరం గ్రామంలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించి, వారి యొక్క టీచర్ల బోధన గురించి, ఎంతమంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలుసుకుని, విద్యార్థులకు ఎలాంటి ఆహారం పెడుతున్నారని గుడ్లు, అరటి పండ్లు సక్రమంగా అందుతున్నాయా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్య నారాయణ, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి జిల్లా కమిటి మెంబర్ గోపాల్ నాయక్ , జిల్లా యాదవ్ సంఘం ఆర్గనైసింగ్ సెక్రటరి కోట శేఖర్ యాదవ్, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంసెట్ శిక్షణపై అధ్యాపకులు పట్టు సాధించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న సైన్స్ అధ్యాపకులు ఎంసెట్ శిక్షణపై పట్టు సాధించాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సరళమైన విధానాలతో ఆట్టుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంగ్రృక సంక్షేమ బాలుర గురుకులంలో సైన్స్ అధ్యాపకుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మార్గనిర్ధేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఎంసెట్ పరీక్ష పట్ల ఆకస్తిని కన బర్చడం లేదని, విద్యార్థులను ఆకట్టుకునేలా ప్రత్యేక్షంగా చేర్చుకునే పద్ధతులను జాయ్ ఫుల్ లెర్నింగ్ రీతిలో భోధించ డానికి అధ్యా పకులు ముందుండాలని అన్నా రు. గణితం, బాట ని, జువాలజీ, ఫిజిక్స్, సబ్జె క్టుల అధ్యా పకులకు రెండు పూటలా భోధనా రీతులపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అ న్నారు. మాధ్యమికి వి ద్యాధికారి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వం జూనియర్ కళాశాలల విద్యార్థులకు స్క్రీనిగ్ టెస్ట్‌లు నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్స హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్స న్లుగా ప్రిన్సిపాళ్లు నైతం శంకర్, రాందాస్, కళ్యాణి, లక్ష్మణ్‌రావు, సంపత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**దహెగాం,ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. దహెగాం మండలంలోని ఐనం గ్రామ పంచాయతీ పరిధిలో చిన్న ఐనం గోదాం వద్ద ఇంటర్నల్ సీసీ రోడ్డును శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో కోనేరుచారిటుబల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ప్రారంభించిన మధ్యాహ్నాం భోజన కార్యక్రమంను పర్యవేక్షించారు. విద్యార్థులు అందరూ బాగాచదివి ఉన్నంతగా ఎదగాలని అన్నారు. అనంతరం చిన్న రాస్పల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంబగోని సంతోష్‌గౌడ్, వైస్ ఎంపిపి చౌదరి సురేష్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఆయా గ్రామ పంచాయతీల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోతురాజును సందర్శించుకున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**కెరమెరి,ప్రభాతవార్త :** మండలంలోని ఇందాపూర్ గ్రామ పంచాయతీ పరిధి ఉత్నూర్ పేటలో గల ఆదివాసి కోలాం గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ పోతురాజు ధర్మరాజు దేవస్థానంలో జరుగుతున్న పూజ మహోత్సవంలో శుక్రవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని పోతురాజు దేవుణ్ని సందర్శించుకున్నారు. గురువారం నుండి సీడం వంశీయులు ఆధ్వర్యంలో ప్రారంభమైన పూజ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ మహోత్సవాలకు ఉమ్మడి జిల్లా నుండి ఆదివాసి కోలాం గిరిజనులు తరలిస్తున్నారు. శనివారం పోతురాజు దేవుణ్ని సందర్శించుకున్న వారిలో ఉట్నూర్ ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని మణెమ్మ, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, వాంకిడి సీఐ శ్రీనివాస్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే తనయుడు ఆత్రం వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం తెలిపారు.కళాశాలలోని మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణవేణి, శారద తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ పట్టణంలోని ఎంసీసీ గ్రౌడ్ వార్డు నెం.10లో వనమాల వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం నిర్వ హించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జిల్లా వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ సదాం హుస్సేన్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, గౌరవ అతిథులుగా కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, మున్సిపల్ కమీషనర్ అంజయ్య ప్రలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

# పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి వినతి

**దహెగాం,ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 2019-20 సంవ త్సరంలో పనిచేసిన విద్యా వాలం టీర్లకు 3 నెలల వేత నాలు పెండింగ్‌లో ఉన్నా యని 3 సంవత్సరాలు గడిచిన ఇంకా వేయ లేదని ఆరి ్థకంగా చాలా ఇబ్బందులకు గురవు తున్నా మని వేతనాలు త్వరగా విడు దల అయ్యే విధ ంగా కృషిచేసి మమ్ము లను ఆదు కోవా లని ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు దమెగాం మండల విద్యా వాలంటీర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో నరేందర్, రవి, నాం దేవ్, రాజు, సత్తన్న, శేఖర్‌లు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశం కరపత్రాల ఆవిష్కరణ

**బెజ్జూర్,ప్రభాతవార్త :** బెజ్జూర్ మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద శుక్రవారం పత్తిపంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ రౌంట్‌టేబుల్ సమావేశం కరపత్రాలను రౌండ్ టేబుల్ నిర్వహాకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిసుతున్న వైఖరి మానుకొని పత్తి పంటకు క్వింటాలుకు 15 వేల రూపాయలు చెల్లించాలని వారన్నారు. ఈ నెల 8వ తేది ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించన్నూమని కావున ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కరపత్రాలను ఆవిష్కరించిన వారిలో సోయం చిన్నయ్య, కోట ఆనంద్, ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ కొండ్ర బ్రహ్మయ్య, నిరుద్యోగ జేఏసి జిల్లా అధ్యక్షుడు దుర్గం వినోద్, గంగాధర్ ఉన్నారు.

# కంటి వెలుగును విజయవంతం చేయాలి

ముధోల్, ప్రభాతవార్త :



రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఎంపిడివో సురేష బాబు, తహసిల్దార్ శ్యామ్‌సుందర్ సూచించారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వ హిస్తున్న కంటి వెలుగు కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు భాగ స్వామ్య ంతో ముం దుకెళ్లాలని కోరారు. గ్రామాల్లో క్యాం పులు ఏర్పాటు చేసి తాగు నీరు ఉంచా లని, సర్పం చ్, కార్య దర్శి, ఆసుపత్రి సిబ్బం ది, గ్రామ పంచా యతీ సిబ్బంది అందు బాటు లో ఉండా లని, అన్ని సౌకర్యాలు ఏర్పా టు చేయాలని సర్పంచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మెడికల్ ఆఫీసర్ ఆకాష్, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసి సరళ శ్రీనివాస్‌గౌడ్, దేవోజి భూమేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి మూసివేతతో కాలనీవాసులకు ఇబ్బందులు

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ నుండి క్రిష్ణ కాలనీకి వెళ్ళె దారిలో ఉన్న అండర్ బ్రిడ్జి మరమత్తుల కోసం వారం రోజుల పాటు మూసివేయడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడు తున్నారు. శుక్రవారం నుండి రహ దారి మూసి వేయడంతో ప్రత్యామ్నాయం చూపాలని కాలనీవాసులు కాంట్రాక్టర్‌ను కోరగా కౌన్సిలర్లకు తెలపమని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని కాలనీవాసులు తెలిపారు. కాలనీవాసుల రవాణ కోసం రైల్వే ట్రాక్ నుండి పోవడానికి ఏర్పాట్లు చేయవచ్చు కానీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

## డివిజన్ స్థాయి క్రికెట్ పోటిలు ప్రారంభం

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే క్రీడా మైదానంలో 74వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని రైల్వే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను దక్షిణ మధ్య రైల్వే బెల్లంపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శశాంక్ యాదగిరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఈఎన్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత బెల్లంపల్లి రైల్వే క్రీడా మైదానంలో ఇంత పెద్దఎత్తున రైల్వే క్రీడాకారులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రికెట్ పట్ల ప్రజల్లో ఎంతో క్రేజ్ ఉందన్నారు. రైల్వే ఇనిస్టిట్యూట్ సెక్రెటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ డిపి సాల్మన్‌లు మాట్లాడుతూ మహారాష్ట్రలోని మానిఘడ్ నుంచి రామగుండం వరకు గల 15 క్రికెట్ టీంలు ఈ పోటీలకు హాజరైనట్లు వివరించారు. ఈ పోటీలు ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి, మానిఘడ్ రైల్వే జట్లు తలపడ్డాయి, ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్ పి.రవీందర్, రైల్వే కార్మిక నాయకులు నాగరాజు, సాంబశివుడు, అధికారులు బుచ్చిబాబు, హరిబాబు, అనీల్, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సులభతరంగా బోధించాలి

నస్పూర్,ప్రభాతవార్త:

విద్యార్థులకు వివిధ పరికరల ద్వారా అర్థమయ్యే విధంగా సులభతరంగా బోధించాలని నస్పూర్ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ సుధారాణి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన తొలిమెట్టు కార్యక్రమంలో పాల్గొన్న టీచర్స్‌తో మాట్లాడుతూ కరోనతో చదువులు సక్రమంగా జరగక విద్యార్థులు వెనుకబడి ఉన్నారని వారిని మళ్లీ చదువులపై శ్రద్ధ చూపేలా చేయడం టీచర్స్ బాధ్యత అన్నారు. విద్యార్థులకు సులభతరంగా నైపుణ్యాలు అందే విధంగా టిఎల్ఎమ్‌లను ఉపయోగించి బోదించాలని తెలిపారు. ఈ తొలిమెట్టు కార్యక్రమంలో 13 స్కూల్స్ నుండి 71 ప్రదర్శనలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అసోర్స్ పర్సన్ మల్లిఖార్జున్, మహేశ్వర్, రవి, శంకర్, నోడల్ ఆఫిసర్ రాజన్న, కమల, ప్రేమ, శ్రీనివాస్, రాసపల్లి రవి, రఘుపతి రెడ్డి, పున్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎమ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



బెల్లంపల్లి పట్టణ సీపీఐ, ఏఐటియూసి కార్యాలయంలో శుక్రవారం రోజున (ఎన్.హెచ్.ఎమ్) నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ రాష్ట్ర సంఘం ఏఐటియూసి కి సంబందించిన నూతన సంవత్సరం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా, జిల్లా అధ్యక్షుడు యం.డి.అక్బర్ అలీ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా ఎన్‌హెచ్‌ఎం స్కింలో పని చేస్తున్న ఉద్యోగులకు సరైన వేతనాలు చెల్లించడం లేదని పనిగంటలు నిబంధనలు పక్కన పెట్టి వెట్టిచాకిరి చెపిస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనల ప్రకారం కనీస వేతనం 15 వేల రుపాయాలు చెల్లించాలని ఈ సంవత్సరంలోనైనా అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉద్యోగులు తమ హక్కుల కోసం సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి బాపు, యండి అక్బర్ అలీ, జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా మాణిక్యం, మండల కార్యదర్శి లక్ష్మినారాయణ, స్కీం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ పాటించాలి

నస్పూర్, ప్రభాతవార్త:



సింగరేణి ఉద్యోగులు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లను పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, డిఎంఎస్ అధికారులు ఆనంద్ వేల్, గైరవ్ లడ్డాలు తెలిపారు. శుక్రవారం నస్పూర్ పట్టణంలోని సింగరేణి అతిథి గృహంలో జరిగిన సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్లాన్ ఎలక్ట్రికల్‌కు సంబందించిన అంశాల పై జరిగిన అవగహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ఎలక్ట్రికల్ ప్రమాదాలను నివారించడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ఉద్యోగులను కాపాడడంలో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ చాలా ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రమాద రహిత సింగరేణి కోసం ప్రతి ఉద్యోగి కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకె ఓసిపి పిఓ శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రమేష్‌బాబు, ఏరియా రక్షణ అధికారి గోశిక మల్లేష్, ఎలక్ట్రికల్ విభాగ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎన్‌హెచ్‌ఎం క్యాలెండర్‌ను డీఎంహెచ్‌ఓ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐటియూసి పోరాట ఫలితంగానే అనేక హక్కులు సాధించినట్లు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భోగె ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిపెల్లి మధూకర్, ఏఐటియూసి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఏఐటియూసి ఉపాధ్యాక్షుడు దుర్గం రవీందర్, సంగీ, ఎన్‌హెచ్‌ఎం ఎంప్లాయిస్ దయానందు, గంగుబాయి, లక్ష్మి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ముగ్గురు నిందితుల రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త :

ఓ వ్యక్తిపై దాడిచేసి డబ్బులు లాక్కున్న సంఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ వెంకటేష్ తెలిపారు. ఈ నెల 1వ తేదీన రాత్రి సమయంలో పట్టణంలోని ఉప్పుగడ్డ వీధికి చెందిన గీకురు సాయి, ముదిరాజ్ వీధికి చెందిన రేగుల రాజశేఖర్, జాత్రాగ్రౌండ్‌కు చెందిన గట్టు నవీన్ అనే ముగ్గురు వ్యక్తులు బాధితునిపై కర్రలతో దాడిచేసి డబ్బులు లాక్కున్నారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం నాడు అగ్రహారం బస్టాఫ్ వద్ద నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించి వారు ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ వెల్లడించారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నస్పూర్,ప్రభాతవార్త:



మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ రాహుల్ పరిశీలించారు. శుక్రవారం మున్సి పాలిటి పరిధిలోని గవర్నమెంట్ స్కూల్స్‌ను పరిశీలించి తగిన సూచనలు చేసి, పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి

జన్నారం, ప్రభాతవార్త

విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి అని వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలని వేణు కళ్యాణ్(మోటివేషనల్ స్పీకర్, లైఫ్ కోచ్, బిజినెస్ స్ట్రాటజిస్) అన్నారు. జన్నారం మండలంలోని పైడిపల్లి గార్డెన్‌లో స్లేట్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అధ్వర్యంలో మోటివేషన్ ఫర్ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణు కళ్యాణ్ హాజరయ్యారు. నేటి సమాజంలో ప్రతి విద్యార్థి చదువుతున్నారు. కాని మూడు శాతం వ్యక్తులు మాత్రమే ఇతరులకు పని కల్పించే స్థాయిలో ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో 15 పాఠశాలల విద్యార్థులు సుమారు 700 మంది హాజరయ్యారు. విజన్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్లు సుశీల్, బ్రుషి సహకారం అందించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు పూర్ణచందర్ రావు భోజన వసతి కల్పించారు.

# బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మొబైల్ హ్యాకింగ్

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలి**

**-బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి**



*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ ఐఫోన్ హ్యాకింగ్ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చర్యలు తీసుకోవాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఐఫోన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హ్యాకింగ్ చేసిన విషయమై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరంగా డా.ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం తెస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కక్ష గట్టి హ్యాకింగ్ చేయడం విచారకరమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలైన ఉద్యోగ ప్రకటనలు, డబుల్ బెడ్ రూంల ఇళ్ళు, దళిత బంధుతో పాటు బిసి, ఎస్సి, మైనార్టీ అగ్రవర్ణ పేదలకు కూడా బంధు పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేసి నందుకు , బిసిలకు 50శాతం రిజ ర్వేషన్లు ఇవ్వాలని బిఎస్పి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నందుకు కక్షగట్టి డా.ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ మొబైల్ హ్యాకింగ్ చేయడం సిగ్గుచేటని వెంటనే సు ప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి కఠినంగా శిక్ష వేయించాలని లేని యెడల బిఎస్పిఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు గుజ్జరి ప్రకాష్, గోరుమంతుల ప్రభాకర్, బొబ్బిలి గోపి, నర్సయ్య, జయంత్, కిషోర్, లక్ష్మి నర్సయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి పనుల పరిశీలన

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



మండలంలోని పేరపల్లి గ్రామంలో జరుగుతున్న పల్లె ప్రగతి పనులను మండల ప్రత్యేకాధికారి రవూఫ్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు. గ్రామ పరిసరాలను, డ్రైనేజీ వ్యవస్థ, మొక్కల సంరక్షణ , అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి పనులపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తొగరి అన్నపూర్ణ, ఎంపిడిఓ తూముట్ల విజయ్ కుమార్, ఎంపీవో ఆరీఫ్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న సిపిని సన్మానించిన జిఎం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మల్టీజోనల్ 1కి ఐజిపిగా పదోన్నతిపై వెళ్తున్న సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ రామ గుండం కమీషనరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా శుక్ర వారం కలిశారు. ఈ సంద ర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. విస్తరించున్న సింగరేణి కోల్‌మైన్స్ ఏరియాలో శాంతి భద్రతల విషయంలో వారు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు కూడా సహాయ, సహకారాలు అందించాలని జిఎం కోరారు.

## మండలాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



మండలంలోని గ్రామాలాభివృద్ధికి ప్రజాప్రతినిధులు వర్గ విబేధాలు లేకుండా కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపిపి మారు సాయిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పని చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, వైస్ ఎంపిపి రాజేంధర్, వివిధ శాఖల ఆధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బ్యాంక్ లీంకేజి లక్ష్యంపై సమీక్ష

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మల్లాపూర్ మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘం ఆసిస్టెంట్లకు శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బ్యాంక్ లీంకేజీ స్త్రీ నిధి సంఘాల అకౌంటింగ్ కొత్త సంఘాల ఏర్పాటు మొదలైన వాటిపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సంఘం వారీగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బా ్యంక్ లీంకేజి లక్ష్యంపై సమీక్ష నిర్వహించి ఈనెల అఖరి లోగా పూర్తి చేయాలని విఓఏలకు సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు అవసరాలకు అనుగుణంగా బ్యాంక్ లీంకేజి, స్త్రీనిధి ఋణాలతో పాటు గ్రామ సంఘాల నుండి ఋణాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూడాలని తెలిపారు. మహిళా సంఘాల నెలవారీ అకౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎపిఎం నాయిడి రాజేష్, డిఎంజి మెట్టుదాస్, సిసిలు రమేష్, లక్ష్మిరాజం, రాజు, స్రవంతిలు పాల్గొన్నారు.

## బిఎస్పి నాయకుడిని పరామర్శించిన ప్రవీణ్‌కుమార్

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



పట్టణానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు, రాష్ట్ర పెరెంట్ కమిటి మెంబర్ గోరు మంతుల సురేంధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సురేంధర్, పిల్లలు గాయపడగా శుక్రవారం బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.బిఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఫోన్ చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమాచారం గురించి అడిగి తెలుసుకుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెడ్‌షీట్ల పంపిణీ

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

మండలంలోని పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రెన్యూ సోలార్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర ్పంచ్ రవి, ఉపసర్పంచ్ గంగాధర్, ఎంపిటిసి శంకరయ్య, పిఎసిఎస్ వైస్‌చైర్మెన్ చేపూరి జీవన్‌రెడ్డి, గౌడ సంఘం మండలాధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానో పాధ్యాయుడు వాసుదేవ్, రమేష్, తదితరులున్నారు.

## జడ్పీటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి కేసు నమోదు, అరెస్ట్

*గోదావరిఖని/పాలకుర్తి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా పాలకుర్తి జడ్పీటిసి కందుల సంధ్యా రాణిపై బసంతనగర్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఆమె డిసెంబర్ 9వ తేదీన ఈసాలతక్కల్లపల్లికి చెందిన నస్పూర్ శంకర్ అనే టిప్పర్ డ్రైవర్ నీటి కాలువలో పడి మృతి చెందగా, మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని నిరసన వ్యక్తం చేసినందుకు పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మృతుడు శంకర్‌కు పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ జడ్పీటిసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈసాలతక్కళ్లపల్లికి చెందిన గ్రామస్థులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. దాదాపు 14 గంటల పాటు ఆర్టీసీ బస్సును నిలిపివేసినందుకు ఆపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా శుక్రవారం నాడు ఆమెను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు. ఆమెపై 341, 143, 186, రెడ్ విత్ 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంతనగర్ ఎస్ఐ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. ధర్నా, రాస్తారోకో చట్ట వ్యతిరేకంగా చేసినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## టియుడబ్ల్యూజె-ఐజెయు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ -ఐజెయు రాష్ట్ర మహా సభలు, ఐజెయు 10వ ప్లీనరీ సమావేశాల సంద ర్భంగా యూనియన్ పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాజీలేని పోరాటాలు చేసి రాష్ట్ర సాధనకు పాటు పడి వారు తమ వంతు బాధ్యతల నిర్వహించారని అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ముందుకు పోతున్న టియుడబ్యూజె ఐజెయు సమావేశాలు విజయవంతం కావాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బిజిగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తన్నీరు రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని మధునయ్య, తగరం శంకర్, ఎర్రోజు వేణుగోపాల్, యూనియన్ నాయకులు ప్రకాష్, ముచ్చకుర్తి కుమార్, విలాసాగరపు శ్రీనివాస్, పూసాల మోహన్, సిరిమల్ల మధు, గంట రవీందర్, అరుణ్, పలువురు జర్నలిస్ట్‌లు పాల్గొన్నారు.

## గాండ్ల కుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్ర వారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. గాండ్ల తిలకుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుం దని, వారి అభ్యున్నతికి తనవంతు సహాయ, సహకారాలు అంది స్తానని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సగ్గెం రవి, చందా చంద్రమోహన్, సంగెం నగేష్, బొల్లం ఉమాశంకర్, పిల్లలమర్రి రమేష్, శ్రీధర్, ఎర్రం శెట్టి సత్యనారాయణ, అనిశెట్టి శ్రీనివాస్, లెక్కల శేఖరయ్య, నర్మేటి శేఖరయ్య, సాగర్, మొగిలి తదితరులున్నారు.

# మగ్గంపై తయారు చేస్తున్న వెండి పట్టు చీర

**- 40 రోజుల్లో తయారు చేసిన నేత కళాకారుడు**
**- 90 గ్రాముల వెండి... 600 గ్రాముల చీర**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** సిరిసిల్ల నేత కళాకారులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. నేతన్నలు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ విభిన్న రకాల వస్త్రాలను తయారు చేస్తున్నారు. తాజాగా సిరిసిల్ల పట్టణానికి చెందిన నల్ల విజయ్ అనే నేత కళాకారుడు వెండి పట్టు చీరను తయారు చేశాడు. గతంలో అగ్గిపెట్టెలో ఇమిడే చీర, ఉంగరం, దబ్బనంలో ఇమిడే చీర, కుట్టు లేకుండ లాల్చీపైజామా, జాతీయ జెండా, పట్టు చీరలను తయారు చేశాడు. కొత్తకొత్త ప్రయోగాలు చేస్తూ ఉత్పత్తులను అందంగా తీర్చిదిద్దుతూ దేశంతో పాటు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అదే స్ఫూర్తితో వెండి దారాలతో పట్టు చీరను తయారు చేశాడు. సుమారు 40 రోజుల పాటు శ్రమించి ఈ పట్టు చీరను రూపొందించాడు. ఈ చీరలో 90 గ్రాముల వెండిని కలిపాడు. ఈ చీర 600 గ్రాములు, ఐదున్నర మీటర్ల 48 ఇంచుల పన్నాతో తయారు చేశాడు. ఈ వెండి చీర తయారీతో సిరిసిల్ల ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో తయారు చేశానని నల్ల విజయ్ తెలిపాడు. వెండితో మగ్గంపై  పట్టు చీరను తయారు చేశానని తెలిపాడు. విజయ్ తయారు చేసిన వెండి పట్టు చీర అందరిని ఆకట్టుకుంటుంది.





# స్వచ్ఛ సర్వేక్షన్ 2022 పోటీలు



**చొప్పదండి ప్రభాతవార్త** దేశ వ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ 2022 పోటీలలో తెలంగాణ రాష్ట్రం 26 అవార్డులు సొంతం చేసుకున్న సందర్భంగా గురువారం హైద్రాబాద్‌లో జరిగిన పురపాలక శాఖ కమీషనర్‌ల సమావేశంలో బాగంగా పురపాలక సంఘం చొప్పదండి బహిరంగ విసర్జన నిర్మూలన అవార్డును సొంతం చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ ను తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ పట్టణ అభివృద్ధి శాఖమాత్యులు కల్వకుంట్ల తారకరామరావు అభినందించి బహిరంగ విసర్జన నిర్మూలన ప్రశాంసపత్రంతో సత్కరించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు కమీషనర్‌కు శుభాకాంక్షలుతెలిపారు.  స్వచ్ఛ్ సర్వేక్షన్ బహిరంగ విసర్జన నిర్మూలన అవార్డును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని సిబ్బందినిఅభినందించి భవిష్యత్తులో మరిన్న అవార్డులు సొంతం చేసుకోవాలని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఎఇ రాజేశం, సీనియర్ అకౌంటెంట్ నరేందర్, టిపిఎస్ తిరుపతమ్మ, జూనియర్ సహాయకులు రవీందర్, అంజయ్య, శ్రీదర్ రెడ్డి, రాజయ్య, లలిత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్  శివాణి, వార్డు ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి కల్లా అన్ని ఆవాసాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 06, ప్రభాతవార్త:** సంక్రాంతి కల్లా జిల్లాలోని అన్ని ఆవాసాల్లో తెలంగాణ క్రీడా ప్రగతి ప్రాంగాణాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఇల్లంతకుంట, తంగళపల్లి, ముస్తాబాద్ మండలాలలో పామ్ ఆయిల్ సాగు, టికెపి, పిఎం స్వానిద తదితర అంశాల ప్రగతిపై ఎంపిడిఓలు, ఎంపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలో మొత్తం 39 ఆవాసాలకు గాను 28 ఆవాసాలు, ముస్తాబాద్ మండలంలో మొత్తం 22 ఆవాసాలకు గాను 18 ఆవాసాలు, తంగళపల్లి మండలంలో మొత్తం ఆవాసాలకు 28 ఆవాసాలలో తెలంగాణ క్రీడా ప్రగతి ప్రాంగాణాలు ఉండగా మిగతా ఆవాసాల్లో వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి టికెపిలో ప్లాంటేషన్ తప్పని సరిగా ఏర్పాటు చేయలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్‌పై పంచాయితీ, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రగతిలో ఉన్న అన్ని ఇంకుడు గుంతలు సాద్యమైనంత త్వరగా పూర్తి చేయలన్నారు. అన్ని గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేరువేరుగా గృహాల నుంచి సేకరించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు మండల స్థాయిలో ఒక సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేయలన్నారు. ఎప్ఎస్‌టిపి వ్యర్థాలను తరలించేందుకు ఉద్దేశించిన నాలుగు వాహనాలను రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయితీ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో లిట్టర్ ఫ్రీ బోర్డ్‌లను ఏర్పాటు చేయలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండ చూసేందుకు మండల స్థాయిలో మండల అధికారులతో టాస్క్ పోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఎవరైనా నిబందనలను ఉల్లంఘించి బహిరంగ  ప్రదేశాలలో చెత్తవేస్తే అపరాద రుసుం విదించాలన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ పారిశుద్య కమిటీలను రెగ్యులర్‌గా సమావేశం అయ్యేలా చూడలన్నారు. గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు,మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ప్రదానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్దీకరణ పథకం ( పిఎంఎప్ఎంఈ)లో బాగంగా ఇప్పటికీ లబ్దిదారులు పూర్తి స్థాయిలో ఎంపిక చేయని మండలాల్లో సంక్రాంతి లోగా పూర్తి స్థాయిలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అయిల్ పామ్ సాగుతో రైతులు స్థిర ఆదాయం రానున్న దృష్ట్యా జిల్లాలో అయిల్ పామ్ విస్తీర్ణంను పెరిగేలా రైతులను వ్యవసాయ, ఉద్యానవన అధికారులు చైతన్యం చేయలన్నారు. అనంతరం దళితబందు పథకం యూనిట్ల గ్రౌండింగ్‌పై అధికారులతో సమీక్ష జరిపారు. పెండింగ్ యూనిట్‌ల గ్రౌండింగ్‌ను సాద్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పెర్కొన్నారు. ఇప్పటి వరకు లబ్దిదారులకు అందించిన  సహాయంపై యుటిలైజేషన్ సర్టిపికేట్‌లు సమర్పించాలని మొత్తం పది లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సెక్టార్ వారిగా కొంత మొత్తంలో లబ్దిదారులకు అందజేయగా మిగిలిన డబ్బుల గూర్చి ఎంపిడిఓలు క్షేత్ర స్తాయిలో పరిశీలించి వెంటనే సిపారసు చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎస్సీ కార్పోరేష్ ఈడి వినోద్ కుమార్, డిపిఓ రవీందర్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఉపేందర్‌రావు, ఉద్యానవన శాఖ అదికారి జ్యోతి, వ్యవసాయ అధికారి రణదీర్ కుమార్, జిల్లా పశుసంవర్దక శాఖ అధికారి కొంరయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున్, అదనపు డిఆర్‌డిఓ మదన్ మోహన్ పాల్గొన్నారు.

# నెంబర్ I కాదు... అంతా 2నే

మొదటి పేజీ తరువాయి...



గత కొంత కాలంగా డిప్యూటీ మేయర్ ప్రమేయం లేకుండా రామగుండం కార్పొరేషన్‌లో ఏ పని జరగడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కార్పొరేషన్‌లో మేయర్‌గా ఉన్న డాక్టర్ బంగి అనిల్ కుమార్ వృత్తి రిత్యా డాక్టర్ కావడం... మేయర్‌గా వ్యవహరిస్తూనే మరో వైపు తనకున్న ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తోన్న ఆయన స్థానంలో అన్నింటికి తాను ఉన్నాననే విధంగా డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు వ్యవహరించడంతోపాటు  కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు ఎవరూ ఏ పని కావాలన్న ఆయననే సంప్రదించడం పరిపాటిగా మారిపోయింది. గత కొంత కాలం క్రితం రామగుండం కార్పొరేషన్‌లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ముఖ్యమైన పనులను కాంట్రాక్టర్లు ముందుగానే రింగ్ కావడం ద్వారా దకి ౖంచుకున్నారు. పెద్ద మొత్తంలో పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు దాదాపు రూ. 2కోట్ల60లక్షల వరకు నజరానాలు డిపాజిట్ రూపంలో సమర్పించుకున్నారు. దీనికి అన్నింటా తానై నెంబర్ 2నే వ్యవహరించాడు. మేయర్‌కు ఇతరులకు ఏ విధంగా పంపకం జరుగాలనే విషయంలో ఆయనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు మాత్రం అత్యంత సన్నిహితంగా ఉంటూ వస్తోన్న డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు ఆయనకు విషయాలు చెపుతూనే అన్ని చక్క బెడుతున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. కార్పొరేషన్‌లోని చాలా మంది కార్పొరేటర్లు జరుగుతోన్న వ్యవహారాన్ని చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. రామగుండం కార్పొరేషన్‌లో ఏం జరుగాలన్న దానికి కర్త, కర్మ, క్రియ అనే విధంగా నెంబర్ 2నే వ్యవహరించడంతో ఆయనతో అందరూ చనువుగా ఉంటున్నట్లు చెప్పుకుంటున్నారు. ఈ వ్యవహారం ఇలా సాగడంతో పాటు రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఇటీవల కాలంలో అలక బూనినట్లు చెప్పుకుంటున్నారు. అసలు తన ప్రమేయం లేకుండానే ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ విధంగా చేస్తున్నాడని కొంత మంది దగ్గర మేయర్ వాపోయినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఈ వ్యవహారం వల్ల కార్పొనరేషన్‌లోని సిబ్బంది, కార్పొరేటర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే టికెట్ లక్ష్యంగానే పావులు కదుపుతోన్న నెంబర్ 2..?**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ సాధించడమే లక్ష్యంగా రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ వ్యాపారి నడిపల్లి సాగర్ రావు కుమారుడైన అభిషేక్ రావును ఏలాగైనా ఎమ్మెల్యేగా చూడాలనే కోరిక మేరకు తెరవెనుక రాజకీయం జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉంటూనే తన లక్ష్య సాధన కోసం రామగుండం నగర పాలక సంస్థపై పట్టు సాధించి, ఆ తరువాత తన టార్గెట్‌ను సాధించాలని ఒక ప్లాన్ ప్రకారం ముందుకు సాగుతున్నట్లు విశ్లేషకులు చెపుతున్నారు. రామగుండం ఎమ్మెల్యేపై ఇటీవల వస్తోన్న ఆరోపణల్లో దేనిలో భాగస్వామ్యం లేకుండా చూసుకుంటున్న నెంబర్ 2... వచ్చే ఎన్నికల్లో చందర్‌కు టికెట్ నిరాకరిస్తే టికెట్ తనకే లభించే విధంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రామగుండంలో జరిగే చిత్ర, విచిత్ర కథలకు ఎలా శుభం కార్డు పడుతుందో ? వేచి చూడాల్సిందే.

# బెల్లంపల్లి నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ, శాస్త్రసాంకేతిక, న్యాయ, దేవాదాయ శాఖామాత్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని బెల్లంపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చిన్నయ్య కోరారు. అటవీ భూములలో నుండి నిర్మించాల్సిన రోడ్లు బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవాలయం వరకు, నెన్నెల మండల కేంద్రం నుండి వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామం వరకు, కన్నెపల్లి మండలం



ముత్తాపూర్ గ్రామం నుండి వేమనపల్లి మండల కేంద్రం వరకు నిర్మించాల్సిన రోడ్లకు సంబందించి అటవీ అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కోరిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సెక్రటరీ శాంతికుమారి, సంబందిత అధికారులు, బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, తాండూరు జెడ్పిటిసి బాణయ్య, ఆకెనపల్లి ఎంపిటిసి సుభాష్ రావు, వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వేణుమాధవ్, నాయకులు భీమాగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.